ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



ప్రభాత వార్త

గురువారం 02, మార్చి 2023 | 16 పేజీలు




# ఇది మహిళా దినోత్సవ కానుక

## గ్యాస్ ధర పెంపెపై మంత్రి ఎద్దేవా

ఖమ్మం,ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం మరోసారి గ్యాస్ ధర రూ. 50 పెంచడంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతన్నారని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువాడ అజయ్‌కుమార్ ఒక క్రటనలో ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్‌డిఏ భ్రుత్వం ఏర్పడిన నాడు రూ. 460 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర నేడు రూ. 1160కి తీసుకొచ్చారని,

2లో...



# గాడి తప్పిన.. విద్యా విధానం

వివరాలు 2 లో..

భద్రాచలం, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల మొదటి వారం నుండి జరగబోయే 10వ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధిం చాలని విద్యశాఖ మంత్రి జిల్లా డీఈవోలకు ఆదేశాలకు జారీ చేశారు. ఈ నెల 15వ తేదీ నుండి మొదలు అవుతున్న ఇంటర్ పరీక్షలు పూర్తి అయిన అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలు మొదలు కానున్నాయి. ఇట్టి పరీ క్షలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని, కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ఉత్తీర్ణత శాతం ఉండాలని ప్రభు త్వం నుండి జిల్లా విద్యాధికారులపై ఒత్తిడి పెరగడంతో జిల్లా అధికారులు స్థానిక, మండల ఎంఈవోలపై, ప్రధానోపాధ్యా యులపైన తీవ్ర ఒత్తిడిని తీసుకొస్తున్నట్లు సమాచారం.

- పది తప్ప .. ప్రాథమిక విద్యపై పర్యవేక్షణ కరువు
- నూరు శాతం ఉత్తీర్ణత కోసం అధికారుల ఒత్తిడి
- పని ఒత్తిడితో అనారోగ్య భారిన పడుతున్న ఉపాధ్యాయులు
- సబ్జెక్టుపై పట్టు లేకుండా నూరు శాతం ఉత్తీర్ణత సాధ్యమేనా ..?



# పేద గిరిజనులందరికీ పోడు పట్టాలు

భద్రాచలం/అశ్వారావుపేట-ప్రభాతవార్త

పోడు పట్టాల జారీలో తెలంగాణా ముఖ్యమంత్రి కెసిఆర్ తన ఉదారతను చాటుకున్నారు. చట్టంతో పాటుగా మానవత్వానికీ ఆయన ప్రాధాన్య తనిచ్చి.,అందులోని "కటాఫ్‌డేట్" ని దాటీ "సమస్త పోడు గిరిజన కుటుంబాలకూ తాజా పట్టాల జారీ పథకంలో పెద్ద పీట వేయడం" ముదావహం. దరఖాస్తు పెట్టుకున్న వారిలో 90శాతానికి పైగా లబ్ధిదారులకు ప్రభుత్వం పచ్చజెండా ఊపేసింది. ఒకరకంగా ఇది చారిత్రాత్మక నిర్ణయంగా చెప్పకతప్పదు. మొన్నటిదాకా ప్రతిష్ఠభన నెలకొన్న విషయం తెలిసిందే. జాతీయ అటవీహక్కుల చట్టం-2006 చెప్పినట్లు "డిశెంబర్-13" వ తేదీకి ముందు.,గిరిజనులైతే రెండు తరాలూ.,గిరిజనేతరులైతే మూడు తరాలపాటు అడవుల్లో పోడు వ్యవసాయం చేస్తూ జీవిస్తుంటే, వారికి మాత్రమే ఈ అర్హత దక్కుతుందని.,అందువల్ల ప్రస్తుత పోడు పట్టాల ఎంపిక కూడా ఈ నిబంధనలకనుగుణంగానే

2లో...

- కెసిఆర్ ఎత్తుకు ప్రతిపక్షాలు చిత్తు
- మానవత్వానికే పెద్దపీట
- 17 ఏళ్ళ దాటాక నెరవేరబోతున్న కల
- త్వరలో పంపిణీ కార్యక్రమం
- ప్రింటింగ్ దశలో సర్టిఫికెట్లు
- గిరిజన గూడాల్లో సంబరాలు

- భద్రాద్రి గడ్డపై మసకబారుతున్న గులాబీ
- గెలుపు కష్టమే అన్న సంకేతాలు
- తారాస్థాయికి చేరిన వర్గపోరు
- నడిపించే నాయకుడే కరువు
- అనారోగ్య సమస్యలతో తెల్లం
- బిఆర్ఎస్ నా ... లేక పొంగలేటి వైపా ..?
- ఏటూ తేల్చుకోలేక లోలోపల మధన
- బుజ్జగిస్తున్న అధిష్టానం



# బీఆర్ఎస్‌కి బీటలు

2లో...

చర్ల, ప్రభాతవార్త :

భద్రాద్రి బిఆర్ఎస్ పార్టీకి బీటలు వారే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ గ్రాఫ్ పడిపోనుందని కొన్ని సర్వేలు స్పష్టంగా చెప్తున్నాయి. భద్రాచలం నియోజకవర్గంలో ఈ దఫా గులాబీకి గడ్డు పరిస్థితులు ఎదురుకానున్నాయి. పార్టీలో నెలకొన్న వర్గ విభేదాలు నాయకత్వ లోపం పార్టీకి కొటొచ్చినట్లు కనిపిస్తుంది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్ళడంలో పూర్తిగా విఫలం అయ్యారని వాధన. ఆది నుండి నెలకొన్న విభేధాలను పరిష్కరించడంలో పార్టీ అధినాయకత్వం చొరవ తీసుకోకపోవడంతో ఇటువంటి పరిస్థితి నెలకొందని, కింది స్థాయి నేతలు, కార్యకర్తలు



16లో...

# పన్ను కట్టలేదని కాలేజీకి తాళం



# శ్రీరామనవమి, పుష్కర్ పట్టాభిషేకం ఏర్పాట్లు ఘనంగా నిర్వహించాలి

-భద్రాచలం ఆర్డీఓ రత్న కళ్యాణి

8లో...

# గాడి తప్పిన విద్యావిధానం

(మొదటి పేజీ తరువాయి..)

గత మూడు సంవత్సరాలలో కరోనా మహమ్మారితో పాఠశాలలు నడవక ఆన్‌లైన్ క్లాసులపై ఆధారపడి కుంటుపడిన విద్యావ్యవస్థ ఒక్కసారిగా 7వ తరగతి సగభాగం నుండి 10వ తరగతిలోకి అడుగుపెట్టిన విద్యార్థులకు సబ్జెక్టులపై పూర్తి అవగాహన లేక ఉపాధ్యాయులు చెప్పేది అర్థం కాక అయోమయో స్థితిలో తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని, 8,9 తరగతుల యొక్క పాఠాలు 10వ తరగతి పాఠాలకు పునాదిగా ఉంటాయని, అటువంటి పాఠాలను అభ్యసించకుండా విద్యార్థులు 10వ తరగతిలోకి అడుగు పెట్టి ఉపాధ్యాయులు చెప్పేది అర్థం చేసుకోలేక, చదువులలో నైపుణ్యం సాధించలేక తీవ్ర ఒత్తిడికి లోనై అనారోగ్యానికి గురవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

**-పది తప్పు .. ప్రాథమిక విద్యపై పర్యవేక్షణ కరువు**

రాష్ట్ర ప్రభుత్వం నుండి మండల స్థాయి అధికారుల వరకు 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలల వారీగా, మండలాల వారిగా, జిల్లాల వారిగా ముందుండాలని తపన పడుతున్నారే తప్ప విద్యార్థుల మానసిక స్థితిని పరిగణలోకి తీసుకుని వారిని ఆ దశగా విద్యనభ్యసించేటట్లు పర్యవేక్షణ జరగడం లేదని విద్యాసంఘాలు ఆరోపిస్తున్నాయి. నేడు అచ్చులు, హాల్లులు రాని విద్యార్థులను నేరుగా 1వ తరగతి నుండి కరోనా అనంతరం 4,5వ తరగతులలో కూర్చోబెట్టి విద్యనభ్యసిస్తున్నారు. 4,5వ తరగతులకు పాఠాలు బోధించడానికి వచ్చే ఉపాధ్యాయులకు అచ్చులు, హాల్లులు రాని విద్యార్థులకు ఏమి చెప్పాలో అర్థం కాక అయోమయానికి గురవుతున్నారు. మరలా విద్యార్థిని మొదటి నుండి అచ్చులు, హాల్లులు నుండి ప్రాథమిక స్థాయిలో విద్యను భోధించాల్సి వస్తుందని అనేక మంది టీచర్లు ఆవేదన చెందుతున్నారు. ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థుల యొక్క విద్యాభోధనపై పర్యవేక్షణ చేయాల్సిన అదికారులు పూర్తిగా గాలికి వదిలి అకస్మాత్తుగా ఒక 10వ తరగతికి చేరుకున్న తరువాత విద్యార్థులపై అదనపు తరగతులు నిర్వహించి ఒత్తిడికి గురి చేయడం వలన ఫలితం ఏమిటని విద్యాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల పూర్తి నిబద్ధత ఉంటే ప్రాథమిక స్థాయి నుండే వారి విద్య గురించి పర్యవేక్షిస్తూ ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను బోధించడానికి అవసరమైన సౌకర్యాలను కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**-నూరు శాతం ఉత్తీర్ణత కోసం అధికారుల ఒత్తిడి**

గత రెండు నెలల నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు మొదలగు వాటిల్లో 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని అధికారులు ఒత్తిడి తేవడంపై ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. గత 9 సంవత్సరాల నుండి మండల విద్యాశాఖాధికారులను నియమించకుండా సీనియార్టీ ప్రకారం ప్రధానోపాధ్యాయులనే మండలాల వారీగా మండల విద్యాశాఖాధికారిగా (ఎంఈవో)గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం కాలం వెళ్ళదీస్తుందని, దీనిపై ప్రశ్నిస్తే కోర్టులో వీటిపై కేసులు నడుస్తున్నాయనే దాటవేయు ధోరణి ప్రదర్శిస్తుందని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ ప్రధానోపాధ్యాయులు మండల విద్యశాఖ బాధ్యతలలోను, ఇటు వారి విధులు నిర్వహిస్తున్న పాఠశాలలోను పూర్తి స్థాయిలో పనిచేయలేక మానసిక ఒత్తిడికి లోనై అనారోగ్యభారిన పడుతున్నారని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. అంతేకాక గత సుమారు 9 సంవత్సరాలు పైబడి నుండి బదిలీ లేకుండా ఒకే ప్రదేశంలో పనిచేపిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పదోన్నతులు లేని ఏకైక శాఖ విద్యశాఖనే అని, పోలీసు శాఖలో కానిస్టేబుల్ స్థాయి నుండి డీఎస్పీ వరకు, రెవెన్యూ శాఖలో ఎల్‌డీసీ స్థాయి నుండి ఆర్‌డీవో వరకు పదోన్నతులు ఉండగా ఒక విద్యశాఖలోనే ఉపాధ్యాయులుగా నియమించబడి ఉపాధ్యాయులుగానే పదవి విరమణ పొందుతున్న ఏకైక శాఖ అని ఉపాధ్యాయ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు నూరు శాతం ఉత్తీర్ణతపై ఒత్తిడి తగ్గించి విద్యార్థుల మానసిక స్థైర్యం పెంపొందించే విధంగా సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

**-సబ్జెక్టుపై పట్టు లేకుండా నూరు శాతం ఉత్తీర్ణత సాధ్యమేనా ..?**

కరోనా కష్టకాలంలో అటకెక్కిన చదువులతో విద్యార్థులు నేరుగా ఏడవ తరగతి మధ్యభాగం నుండే 10వ తరగతిలో అడుగు పెట్టి వారు గతంలో చదివింది మర్చిపోయి కొత్తగా ఉపాధ్యాయులు చెప్పేది అర్థం కాక అయోమయ స్థితిలో ఉన్న విద్యార్థుల నుండి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని, ఉపాధ్యాయులపై ఒత్తిడి తీసుకురావడం ఎంత వరకు సమంజసం అని ఉపాధ్యాయ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. అధికారుల ఒత్తిడికి లోనై నూరు శాతం ఉత్తీర్ణత సాధించే క్రమంలో కొన్ని చోట్ల విద్యార్థులతో చూసి రాతలు రాయించే పరిస్థితులు తప్పవని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉపాధ్యాయులే దగ్గరుండి విద్యార్థుల చేత చూసి రాతలు రాపిస్తే రాబోయే రోజుల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలు ఏ విధంగా కొనసాగుతాయో అర్థం చేసుకో వచ్చునని విద్యాసంఘాలు ఆరోపిస్తున్నాయి. కార్పొరేట్ పాఠశాలల ర్యాంకులను చూసి, ప్రభుత్వ అధికారులు కూడా ధీటుగా, రాష్ట్రంలో కెల్లా అన్ని జిల్లాలో కన్నా మన జిల్లానే ఉత్తీర్ణత శాతం పెంచుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో ర్యాంకులు రావాలని ఆరాట పడడం ఎన్ని తప్పులకు దారి తీస్తుందోనని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులలో ఫలితాల అనంతరం వచ్చే మెమోలను, ఒత్తిడిలను ముందే ఊహించి అనేక చోట్ల విద్యార్థుల తప్పుడు పనులకు ప్రోత్సహించే అవకాశం ఉన్నట్లు విద్యాసంఘాలు ఆరోపిస్తున్నారు.

## పేద గిరిజనులందరికీ పోడు పట్టాలు

(మొదటి పేజీ తరువాయి..)

ఉంటుందంటూ రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతూ వస్తున్న క్రమంలో, ముఖ్యమంత్రి తాజా నిర్ణయంతో పేదలంతా పండుగ చేసుకుంటున్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో దాదాపు అందరికీ లబ్ధి చేకూర బోతున్నది. ఉదాహరణగా చెప్పుకోవాలంటే అశ్వారావుపేట మండలా న్నే చూద్దాం. ఇక్కడ అప్లయి చేసుకున్న వారి సంఖ్య 4444 కాగా..,ఇందులో 3000 మంది గిరిజనులు పోడు పట్టాలకు అర్హత సాధించారు. 9000 ఎకరాల భూమిని వారికి త్వరలో సాగుభూమిగా అందనున్నది. ఇదే విధంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని అన్ని మండలా ల్లోనూ..,సర్కార్ తన పెద్దమనసుని చూపింది. నిజానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుగా చెప్పినట్లు., ఫిబ్రవరి నెల చివరికల్లా సర్టిఫికెట్లు ఇచ్చేస్తామన్నారు కానీ, "ఫైనల్ వెరిఫికేషన్-ప్రింటింగ్-న్యాయపరమైన అంశాలు" వంటి వాటివల్ల కాస్త ఆలస్యమవుతున్నా..,మరికొద్దిరోజుల్లోనూ పెద్దఎత్తున ప్రభుత్వం పోడు పట్టాల జారీకి యంత్రాంగం సర్వం సిద్ధం చేస్తున్నది.

**17 ఏళ్ళు దాటాక నెరవేరుతున్న కల :**

సాక్షాత్తూ భారత పార్లమెంట్ ఆమోదించిన చట్టం అమలవ్వడానికి కూడా 17 ఏళ్ళు పట్టింది. డిశెంబర్ నెల 13 వతేదీ 2006 కి ముందు ఉన్న వారికి మాత్రమే ఈ లబ్ధి వర్తింపచేస్తూ ఫారెస్ట్‌డ్వెల్లర్స్ ఏక్ట్-2006ని ఆమోదించిన విషయం ఎన్నిసార్లు చెప్పుకున్నా అదే విషయం. ఐతే ఎప్పుడైతే ఈ చట్టం అమలులోకి వచ్చిందో..,దీని అర్థాన్ని తప్పుగా ప్రచారం చేసి, "అడవులు ఎవరు నరికినా ఎప్పుడు నరికినా కేంద్ర ప్రభుత్వం పట్టాలిస్తుంది" అంటూ 2006 తరువాత యదేచ్ఛగా పోడు మొదలైపోయిన విషయం మళ్ళీ చెప్పక్క ర్లేదు. అడవుల్ని అడ్డంగా నరికేస్తుంటే ఆనాటి సర్కార్ గడ్డపుగించి చూసిందే తప్ప పట్టించుకోలేదు. కావడిగుండ్ల పరిసరాలనుంచి వేలాది ఎకరాల అటవీ సంపదని కూకటివేళ్ళతో పెకలించి, పొరుగున ఉన్న ఆంధ్రా పొగాకు బ్యారన్లకు వంట చెరకుగా తరలించిన ఉదంతాలు నేటికీ మన మస్తిష్కాల్లో పదిలంగా ఉన్నాయి. ఈపర్యవసానంతో అసలైన లబ్ధిదారులెవరో..,చట్ట పరిధిలోకి రాని వారెవరో తెలియక అంతా కలగాపులగమై అనిశ్చితి నెలకొని అసలు లక్ష్యమే దెబ్బతిన్నది. చాలా తక్కువమందికి గతంలో పట్టాలి చ్చినప్పటికీ, పేద గిరిజన కుటుంబాల్లో సంపూర్ణవెలుగులు నింపలేదు. ఇందులోని ఫలాలు అందరికీ దక్కడానికీ., జాతీయ చట్టం అక్కరకు రావడానికీ ఇన్నేళ్ళు పట్టిందన్నమాట.

**కెసిఆర్ ఎత్తుకు ప్రతిపక్షాలు చిత్తు :**

ఈ సందర్భంగా ఉన్నమాట ఉన్నట్లే చెప్పుకోవాలి. చట్ట పరిధిలో లబ్ధి దారుల ఎంపిక అంటే..,పేద గిరిజనులందరికీ అన్యాయం చేసినట్లే. అందు లో సందేహం లేదు. కాబట్టి ముఖ్యమంత్రి కెసిఆర్ మానవత్వానికే పెద్దపీట వేసి.,పోడుని నమ్ముకుని జీవించే బడుగులందరికీ పట్టాలివ్వడానికి పచ్చ జెండా ఊపేశారు. "ఇదెలా ఆమోదం? చట్టం దీన్నెలా ఒప్పుకుం టుంది?" వంటి వితండ వాదాలు చేయడానికి ఏ ప్రతిపక్ష రాజకీయ పార్టీకీ ఇప్పుడు అవకాశం లేదు. వారి గొంతులో పచ్చివెలక్కాయ పడ్డట్లే. అటవీఅధి కారుల పరిస్థితి కూడా అంతే. నోరెత్తడానికి వీల్లేదు. ఎత్తితే పేద గిరిజనుల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత వెల్లువలా ముంచేస్తుంది. ఏ చట్టమైనా అది సగటు నిరుపేదకు కాస్త అన్నం పెట్టేదిగా ఉండాలనే డార్విన్ సిద్ధాంతాన్ని ఈ సం దర్భంగా గుర్తు చేసుకోక తప్పదు. ఇది సందర్భం కాదుగానీ..,అయినా ఒక మాట. జాతీయ అటవీహక్కుల చట్టం-2006 లోని ఛాప్టర్-4లో "లబ్ధి దారుల ఎంపికలో ఏదేని లోపాలు జరిగితే.,అందుకు బాధ్యులైన అటవీ అధి కారులను దోషిగా పరిగణించి (డీమ్డ్‌టుబిగిల్టీ ఆఫ్ ఏన్ అఫెన్స్) వారికి రూ. 1000 దాకా జరిమానావిధించబడునని చెప్పడాన్నికూడా మనం చూశాం.

## ఇది మహిళా దినోత్సవ కానుక

(మొదటి పేజీ తరువాయి..)

మార్చి 8వ తేదీన మహిళా దినోత్సవం ఉందని వారందరికీ బహుమతిగా మోడీ ప్రభుత్వం వారి నడ్డి విరిచే కార్యక్రమం చేపట్టారని ధ్వజమెత్తారు. ఒకవైపు చాలీ చాలని జీతాలతో కుటుంబాన్ని నెట్టుకు వస్తుంటే, ఇటు వంట గ్యాస్, నిత్యవసర వస్తువు ధరలు మరింత భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసరం అయిన వంట గ్యాస్‌పై మళ్లీ రూ.50 పెంచి సామాన్యుల నడ్డి విరిచే



కార్యక్రమాన్ని ఎన్‌డిఏ ప్రభుత్వం చేపట్టిందని, ఇటి సరైన చర్యకాదన్నారు. దేశంలో ఉన్న అన్ని కట్టేల పొయ్యి ఉన్న స్థానంలో గ్యాస్ సిలిండర్‌లు ఇస్తాం అని చెప్పిన మోడీ అందరికి ఇచ్చినట్లు ఇచ్చి దాని ధరలన మూడింతలుగా పెంచి మహిళల కళ్ళలో కారం కొట్టి కన్నీళ్ళు తెప్పిస్తున్నారని ధ్వజమెత్తారు. గడియకోసారి పెరుగుతున్న గ్యాస్ ధరతో దేశ ప్రజలకు గుండ దడ వస్తోందని, ప్రధానమంత్రి మోడీ అస్తవ్యస్త ఆర్థిక విధానాలతో వంట గదుల్లో మంట పుట్టిందని, ఇవాళ ప్రపంచంలోనే అత్యధిక రేటుకు వంటగ్యాస్ అమ్ముతున్న ప్రభుత్వంగా ప్రపంచ రికార్డు సృష్టించిందని విమర్శించారు.

## బిఆర్‌ఎస్‌కి బీటలు

ఎవరి వ్యక్తి గత ఎజెండా వారు వెళ్ళిక క్రమంలో ఇటువంటి పరిస్థితి నెలకొన్నాయి. నియోజకవర్గానికి ఇన్నాళ్ళు పెద్దదిక్కుగా వ్యవహరించిన బాలసాని, తెల్లం వెంకట్రావులు చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయి. పార్టీలో బాలసాని, మంత్రి పువ్వాడ, రేగా కాంతారావు, పొంగులేటి ఇలా వర్గాలుగా విడిపోయి ఇన్నాళ్ళు వ్యవహారాలు నడిపించడటంతో పాటు ప్రస్తుతం పొంగులేటి నూతనంగా పెట్టబోయే పార్టీ గూడికి కూడా దాదాపు చేరినట్లే అన్న సంకేతాలు రావడంతో నేటి వరకు తెల్లం వెంట నడిచిన నాయకులు, కార్యకర్తలు బిఆర్‌ఎస్ వెంట నడవాల లేక .. తెల్లం వెంట వెళ్ళాల అన్న స్థబ్ధత నెలకొంది. నిన్నటి వరకు తెల్లం వెంకట్రావుకే సీటు ఖాయం అని భావించిన నేతలు కార్యకర్తలు ఆయన వెంట నడిచారు నేడు తెల్లం .. పొంగులేటి గూటికి చేరతారని ఊహాగానాల నేపథ్యంలో ఆయన వెంట నడిచేందుకు కొంతమంది సందిగ్ధం వ్యక్తం చేస్తుండగా మరికొంత మంది అయిష్టత చూపుతున్నారు. మరోవైపు తెల్లం తనకు రాజకీయ ఓనమాలు నేర్పిన పొంగులేటి వెంట వెళ్ళాలా .. లేక బిఆర్‌ఎస్ లో కొనసాగాలా అనే దానిపై లోలోపల మధన పడుతున్నట్లు తెలిసింది. బిఆర్‌ఎస్ అగ్రనేతలు పార్టీ మారవద్దని సూచిస్తుండగా పొంగులేటి సైతం అంతే వత్తిడి తెస్తున్నట్లు తెలుస్తుంది. తెల్లం .. పొంగులేటి వెంట నడిస్తే బిఆర్శ్రీస్ పార్టీకి బీటలు వారే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తున్నాయి. తాజా పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తున్న ప్రతిపక్ష పార్టీలు అందుకు అనుగుణంగా పావులు కదిపేందుకు సిద్ధం అవుతున్నాయి. ప్రస్తుతం ఆ పార్టీలో నెలకొన్న పరిస్థితులను భద్రాద్రి గడ్డపై సమ్మేళనాల పేరిట నియోజకవర్గాలు కలియతిరుగుతూ టిఆర్‌ఎస్ పార్టీని విమర్శిస్తున్నారు. ఇన్నాళ్ళు ఆయన బిజేపీ, వైఎస్ఆర్‌టీపీ, కాంగ్రెస్‌లో చేరతారన్న ఊహాగానాలకు తెరదింపుతూ రాష్ట్రంలో మరో కొత్త పార్టీ పెట్టేందుకు సంసిద్ధం అయ్యారు. ఆ పార్టీ పేరు ఎన్నికల కమిషన్ రిజిస్ట్రేన్ చేయించారని సమాచారం. ఆయన నూతనంగా పెట్టబోయే పార్టీ పేరు కూడా సోషల్ మీడియా వ్యాప్తంగా చక్కర్లు కొడుతుంది. తెలంగాణ రైతు సమితి (టిఆర్‌ఎస్) అని వినిపిస్తుంది. మరో అడుగు ముందుకు వేసి కలిసి వచ్చే పార్టీలతో ఎన్నికలకు వెళ్ళాలి న్న ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. ఆయన ఇప్పటికే ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు పరోక్షంగా పొత్తు సంకేతాలు పంపారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. లేదా షర్మిళ పార్టీలో కలిసి నడవచ్చని అంచనా ..

**-బిఆర్‌ఎస్‌లో ఆశావాహులు**

పొంగులేటి వెంట తెల్లం వెళితే బిఆర్‌ఎస్ పార్టీ తరుపున భద్రాద్రి సీటు ఆశిస్తున్న నేతలు తమకు మార్గం సుగుమం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వెంకట్రావు వ్యతిరేక వర్గీయులు సీటు ఆశిస్తున్న నేలు ఆయనపై అధిష్టానికి వ్యతిరేకంగా గళం వినిపిస్తున్నారు. దాదాపు తెల్లం .. పొంగులేటి వెంట వెళ్తున్నాడని ఆ సీటు తనకే కేటాయించాలని తమకు పరిచయం ఉన్న వ్యక్తుల ద్వారా మంత్రి, పార్టీ జిల్లాల అధ్యక్షుల ద్వారా లాబీయింగ్ చేస్తున్నారు. తెల్లం తరువాత బిఆర్‌ఎస్ పార్టీలో సీటు ఆశిస్తున్న వారిలో మానె రామకృష్ణ, బోదెబోయిన బుచ్చయ్య, కొర్సా వెంకటేశ్వర్లు పేర్లు ప్రముఖంగా వినిబడుతున్నాయి. తాజాగా చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు పేరు కూడా లీస్టులో చేరింది. ఈ నలుగురు వ్యక్తులు తమ తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి అధిష్టానం ఆశీస్సులతో సీటు దక్కించుకోవాలని ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇప్పటికే ఆయా నేతలు తెల్లంకు దూరంగా ఉంటున్నారు. అయితే తెల్లం వెంకట్రావు సైతం పొంగులేటి వెంట నడిస్తే లాభమా లేక బిఆర్‌ఎస్‌లోనే కొనసాగాలా అన్న సందిగ్ధతతో పాటు ప్రస్తుతం నెలకొన్న అనారోగ్య సమస్య కారణంగా ఆయన అంతరంగంలో ఏముంది అన్నది ఎవ్వరి దగ్గర కూడా తన మనస్సులోని భావాలను పంచుకోవడం లేదు. అంతా వేచి చూసే ధోరణి అవలంభిస్తున్నారు. ఇన్నాళ్లు తన వెంట నడిచిన నాయకులు, కార్యకర్తలు పార్టీ మారవద్దని సూచిస్తున్నట్లు తెలుస్తుంది. అందుకే ఆయన కొంత దూరంగా ఉంటున్నారు. పొంగులేటి ఆత్మీయ సమ్మేళనం ఒక్క భద్రాచలంలో మాత్రం జరగకపోవడానికి ప్రధాన కారణం వెంకట్రావు విముఖత చూపారని తెలిసింది. ప్రస్తుతం నెలకొన్న తాజా పరిస్థితుల దృష్ట్యా బిఆర్‌ఎస్‌లో నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న క్రమంలో పార్టీలో నెలకొన్న పరిస్థితులపై ఎప్పటికప్పుడు అధిష్టానం నిఘా వర్గాల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెప్పించుకుని పరిశీలిస్తుంది.

# అంగన్‌వాడి ఉద్యోగులకు గ్రాడ్యూటి చెల్లించాలి

## - వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలి- ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలి





*కామేపల్లి, ప్రభాతవార్త:* అంగన్‌వాడి ఉద్యోగులకు గ్రాడ్యూటిని ప్రభుత్వం చెల్లించాలని తెలంగాణ అంగన్‌వాడిల రాష్ట్ర కార్యదర్శి పి.జయలక్ష్మి,జిల్లా అధ్యక్షులు పి.రమ్య, ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు దుగ్గి పాపారాణి, నాగమణి,రైతు సంఘం జిల్లా నాయకులు దుగ్గి క్రిష్ణ, సిపిఎం మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి, సీఐటీయు మండల కార్యదర్శి ఉప్పతల వెంకన్న,కారేపల్లి మండల సీఐటీయు కార్యదర్శి నరేందర్ డిమాండ్ చేశారు.తెలంగాణ అంగన్ వాడీ టీచర్స్, మినీ టీచర్స్, హెల్పర్స్ యానియన్ (సిఐటియు) కామేపల్లి ప్రాజెక్టు కమిటి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం కామేపల్లి ప్రాజెక్టు కార్యాలయం వద్ద సమ్మె నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్‌వాడి ఉద్యోగులకు గ్రాడ్యూటిని సత్వరమే చెల్లించాలని, వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలని, అంగన్‌వాడి ఉద్యోగులకు వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సౌకర్యాలు కల్పించాలని అన్నారు.2018 అక్టోబర్‌లో కేంద్రం పెంచిన వేతనం అంగన్‌వాడి టీచర్లకు రూ.1500లు, హెల్పర్లకు రూ.750లు, మిని వర్కర్లకు రూ 1250లు, రాష్ట్ర ప్రభుత్వం ఎరియర్స్‌తో సహ చెల్లించాలని, 2017 నుండి టిఎ,డిఎ బకాయిలు మొత్తం చెల్లించాలని,దానికి సరిపడా బడ్జెట్‌ను వెంటనే రిలీజ్ చేయాలని, ఏలాంటి షరతులు లేకుండా మీనీ అంగన్ వాడి సెంటర్లు అన్నింటిని మెయిన్ సెంటర్లుగా గుర్తించాలని, ఆరోగ్య లక్ష్మి మెనూ ఛార్జీలు పిల్లలకు తల్లులకు పెంచాలని కోరారు.జీవో నెం 14.19.8లను వెంటనే సవరించాలని, ఆంగన్ వాడి ఉద్యోగులకు ఖర్చులు రూ.50 వేలు చెల్లించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఎడబ్ల్యుసీ కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమాలకు ఈ వెంట్స్ ఇచ్చే డబ్బులు రూ. 250లు నుండి రూ.2వేలకు పెంచాలని, అంగన్‌వాడి ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏర్పల రాములు, పద్మావతి, సుశీల, పద్మ, ఎమ్.లక్ష్మీ, వి.స్వరూప, ఎల్.సుజాత, సిహెచ్ వెంకటలక్ష్మి, బి.సరిత, బి.శాంతి, పి.తులసి తదితరులు పాల్గొన్నారు.

# యాతాల కుంటలో భూ వివాదం - గిరిజనులు వర్సెస్ అటవీశాఖ

## గిరి పథకం బోర్లను అడ్డుకున్న అటవీశాఖ

*సత్తుపల్లి, మార్చి 1, ప్రభాతవార్త:* ఏళ్ల తరబడి గిరిజనులు సాగు చేసుకుంటున్నటువంటి భూములకు ఫారెస్టుశాఖ అడ్డు తగిలి వారికి ప్రభుత్వం నుంచి మంజూరైన బోర్లను సైతం వేసుకోనియకుండా నిలుపుదల చేయడంతో గిరిజనులు ఫారెస్టు శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





సత్తుపల్లి మండలం, యాతాలకుంట గ్రామంలో సర్వేనెంబర్ 78 లో దాదాపు 300 ఎకరాలలో గిరిజనులు జీడి, జామాయిల్ తోటలువేసుకొని గత 30 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్నారు. పై సర్వే నెంబర్‌లోని 283 ఎకరాల భూమిని 100 మంది గిరిజనులకు ఒకక్కొరికి 2 ఎకరాలు, కొందరికి మూడు ఎకరాల చొప్పున పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా అధికారులు అందజేయడం జరిగింది. ఇట్టి భూములపై వారికి రైతు బంధు మరియు బ్యాంకుల నుంచి రుణాలు కూడా పొంది ఉండటమే కాకుండా సమీకృత గిరిజనాభివృద్ధి భద్రాచలం ఐటీడీఏ నుంచి 17 బోర్లు కూడా పై సర్వే నెంబర్ భూములలో వేయడానికి ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని గిరిజనులు పేర్కొంటున్నారు. 17 బోర్లలో ఇప్పటికే 4 బోర్లను వేయడం జరిగిందని గిరిజనులు పేర్కొంటున్నారు. మిగిలిన 13 బోర్లను వేసుకునేందుకు గిరిజనులు సిద్ధమవుతుండగా, ఫారెస్టుశాఖ అధికారులు అడ్డగించి పోలీసులకు ఫిర్యాదు చేశారని, బాధిత గిరిజనులు పేర్కొంటున్నారు. తాము 1980 నుంచి ఈ భూములను సాగు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నామని, సీలింగ్ యాక్టు కింద రెవెన్యూ వారు 1988 లో 300 ఎకరాలు గిరిజనులకు పంచి పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా ఇవ్వడం జరిగిందని పేర్కొంటున్నారు. గిరి వికాస్ పథకంకింద మడవి సుగుణ, తుర్స పున్నమ్మ, గుగ్రం వరలక్ష్మీ, సవలం హిమ బిందు, తాటి తిరుపతమ్మ, తాటి ఈశ్వరి తదితరులకు గిరి వికాస్ పథకం కింద బోర్లు మంజూరైయ్యాయని గిరిజనులు పేర్కొంటున్నారు. మాకు అన్ని హక్కు పథకాలు ఉన్నా కూడా ఫారెస్టు అధికారులు భూములు మావే అంటూ అడ్డుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారి మాకు భూ పట్టాలు ఉన్నటువంటి మాకు న్యాయం చేయాలని తహసీల్దార్ శ్రీనివాసరావుకు తగిన భూ ఆధారాలతో సహ వినతిపత్రాలు అందజేడం జరిగిందని బాధిత గిరిజనులు గుగ్రం రాంబాబు, తుర్స భానుచందర్, మడవి మోహన్‌రావు, తాటి కరుణాకర్‌రావులు, తాటి రామకృష్ణ, గుగ్రం శ్రీకాంత్‌లు తెలిపారు. అటవీశాఖ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసుల మా దగ్గర ఉన్న ఆధారాలు కూడా చూపించడం జరిగిందని వారు పేర్కొన్నారు.

## ఘనంగా 16 రోజుల పండుగ



*నూతనకల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:* మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో ఇటీవల నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ, ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించి 16 రోజులు కావడంతో బుధవారం 16 రోజుల పండుగను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త ప్రజలు బిందెలతో నీటిని తీసుకువెళ్లి జలాభిషేకాలు నిర్వహించి అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బ్రహ్మోత్సవం వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



*సూర్యాపేట, మార్చి 1, ప్రభాతవార్త:* పట్టణంలోని బుధవారం 12వ వార్డులో గల పిల్లలమర్రి చెన్నకేశవ స్వామి దేవాలయంలో 3వ తేదీ నుండి 8తేదీ వరకు జరుగు 119వ బ్రహ్మోత్సవ వేడుకల పోస్టర్లను మున్సిపల్ చైర్పర్సన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎర్పడిన తర్వాత దేవాలయాలకు ప్రాధాన్యత ఇచ్చి పున:నిర్మాణం చేస్తూ భక్తులకు అందుబాటులో ఉండే విధంగా దేవాలయాలను గుర్తిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో రాపర్తి మహేష్, చెరుకుపల్లి శ్రీనివాస్, చక్రధర్, పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## వీఆర్ఏ గురుస్వామి అనారోగ్యంతో మృతి



*నేలకొండపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:* అనాసాగరం గ్రామంకు చెందిన వీఆర్ఏ దేశబోయిన గురుస్వామి (52) బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే నేలకొండపలి ్ల మండల తహసీల్దార్ దార ప్రసాదు మృతుడు దేశబోయిన గురుస్వామి భౌతికకాయంను సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు గురుస్వామి దహన సంస్కారం నిమిత్తం ఖర్చుల కోసం రూ.20వేలు నగదును మృతుడు కుటుంబ సభ్యులకు ఆయన అందచేసారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ జాన్‌సింగ్‌సుందర్, వీఆర్ఏలు నాగుల్‌మీరా, ఆది, వినయ్, పుల్లయ్య, బోదుల్, అనంత్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## 9 మంది పేకాట రాయుళ్ళ అరెస్ట్

### రూ.43120లు, 8 సెల్‌ఫోన్‌లు స్వాధీనం



*వైరా, మార్చి01,ప్రభాతవార్త:* మండల పరిధిలోని గన్నవరం గ్రామంలో ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న 9మంది పేకాట రాయుళ్ళను విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ సిఐ రమేష్ నేతృత్వంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు శీలం సురేందర్‌రెడ్డి, విజయరావుతో సహ మరో ఏడుగురు పేకాటరాయుళ్ళను బుధవారం అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి రూ.43120లు నగదు, 8 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. గతంలో గుట్కా వ్యాపారం నిర్వహిస్తున్న దారా మల్లికార్జునరావు అల్లుడు వనమాల సురేష్ ఇంట్లో పేకాట క్లబ్‌ను నిర్వహిస్తూ ఆంధ్రా సరిహద్దు ప్రాంతంలో ఉనన్న నెమలి, గన్నవరం, దాచాపురం, గరికపాడు గ్రామాల నుండి పలువురు ప్రముఖ వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం మేరకు పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి పేకాట రాయుళ్ళను అరెస్ట్ చేశారు. వైరా ఎస్సై వీరప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి



*నూతనకల్, మార్చి 1, ప్రభాతవార్త:* నేటి సమాజంలో రోజురోజుకు విపరీతమవుతున్న సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట డీఎస్‌పీ నాగభూషణం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విజయ మేరీ పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఉపయోగించే మొబైల్ ఫోన్ పిన్ నెంబర్లను, ఓటీపీ నెంబర్లను ఎవరికి తెలియజేయకూడదని ఎవరైనా సైబర్ ఉచ్చులో చిక్కుకొని డబ్బులు పోగొట్టుకున్నట్లయితే 1930కి డయల్ చెసినట్లయితే పోగొట్టుకున్న డబ్బులను వీలుంటే తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జునగౌడ్, స్థానిక ఎస్ఐ వై. ప్రసాద్, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# పేదలకు పౌష్టికాహారం దూరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

### -సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మచారి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేదలకు పౌష్టికాహారాన్ని దూరం చేస్తుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మచారి విమర్శించారు. అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సీఐటీయూ ఆధ్వర్యంలో ములకపాడు గ్రామంలో ఉన్న ఐసీడీఎస్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ఐసీడీఎస్‌కి 50 శాతం నిధులు కోత పెట్టిందని ఆయన దుయ్యబట్టారు. అంగన్‌వాడీ టీచర్‌లు, హెల్పర్‌ల న్యాయమైన కోరికలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచుతున్న ఫలితంగా సిలిండర్‌పై రూ.400ల భారాన్ని అంగన్‌వాడీ టీచర్‌లు భరిస్తున్నారని, అందుకు పరిష్కారంగా గ్యాస్‌బండను ప్రభుత్వమే నేరుగా సరఫరా చేయాలని అన్నారు. గ్రాట్యూటీ చట్టాన్ని అమలు చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను పెన్షన్, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను అంగన్‌వాడీ టీచర్స్ లకు, హెల్పర్‌లకు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఐసీడీఎస్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, ఐసీడీఎస్ పరిరక్షణ పోరాటంలో ప్రజలను భాగస్వామ్యం చేయడానికి మార్చి నెల మొత్తం ఇంటింటికి వెళ్ళి కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించే విధంగా ప్రజల్లో ప్రచారం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఏప్రిల్ 5న ఛల్లోని ఢిల్లీ జయప్రదం చేయాలని ఐసీడీఎస్ సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యలమంచి వంశీ, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సరియం రాజమ్మ, వ్యకాస జిల్లా నాయకుడు మర్మం చంద్రయ్య, అంగన్‌వాడీ టీచర్‌లు, హెల్పర్‌లు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ ధర్నాలో సీఐటీయూ మండల కన్వీనర్ కొర్సా చిలకమ్మ, యూనియన్ నాయకులు కమలాదేవి, గజలక్ష్మి, రమణ, సృజన, విజయలక్ష్మి, యమున, రమాదేవి, కృష్ణవేణి, జయలక్ష్మి, కాంచన తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

### -ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




మహిళలు అన్ని రంగాలలో మగవారితో సమానంగా ముందుకు వెళ్ళాలని డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ జేఎంఎస్ లెనీనా మహిళలకు సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండల పరిధిలోని రామారావుపేట గ్రామంలో ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మహిళా దినోత్సవ వారోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ వారోత్సవాలకు ముఖ్యఅతిథిగా డీడబ్ల్యూవో జేఎంఎస్ లెనీనా పాల్గొని మహిళలతో మాట్లాడుతూ .. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సమాజంలో మహిళలపై జరుగుతూనే ఉందని, అందుకు ధీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణించి జీవితంలో మంచి స్థానాలలో స్థిరపడాలని ఆమె ఆకాంక్షించారు. జడ్పీటీసీ తెల్లం సీతమ్మ మాట్లాడుతూ .. ప్రస్తుతం మహిళలపై ఎన్నో అఘాయిత్యాలు జరుగుతున్నాదని, తల్లిదండ్రులు అబ్బాయిలు, అమ్మాయిలను సమానంగా చూస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు జీవితంలో ధైర్యంగా ఉంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.పార్వతి, దుమ్ముగూడెం ఐసీడీఎస్ సీడీపీవో సలోమి, సూపర్‌వైజర్‌లు సహానా, సుల్తానా, ధనలక్ష్మి, పలువురు గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా కలశాల శిఖర ప్రతిష్ట

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం వద్ద కళశ శిఖర ప్రతిష్ట కార్యక్రమం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి శిఖర ప్రతిష్ట కార్యక్రమం, మహాకుంభ ప్రోక్షణ, హోమ కార్యక్రమం, పూర్ణాహుతి, శాంతి కళ్యాణం, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది, ఆలయ వేదపండితులు, భద్రాచల దేవస్థాన వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.



## ఆశాకార్యకర్తలకు శిక్షణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని పర్ణశాల పీహెచ్‌సీలో డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ శిరీష ఆదేశాల మేరకు దుమ్ముగూడెం మండలంలో పనిచేస్తున్న ఆశాకార్యకర్తలకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా డీపీ హెచ్ఎన్ ఆధ్వర్యంలో ఆశావర్కర్లకు ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నోరు, పన్ను, చెవి, నోటి క్యాన్సర్ గుండెపోటు వచ్చినప్పుడు, 108 వాహనాల ద్వారా ఆసుపత్రులకు పంపించే ఆవశ్యకతపై శిక్షణ ఇచ్చారు. రోగుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలచే ప్రయోగాత్మకంగా డెమో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్ణశాల పీహెచ్‌సీ వైద్యాధికారి డా.రేణుకారెడ్డి, సీ.హెచ్.వో కాంతమ్మ, బీపీఎంవో సత్యనారాయణ, పీహెచ్ఎన్ రామలక్ష్మి, హెచ్‌వో సద్గుణవాణి, హెల్త్ అసిస్టెంట్‌లు నాగేశ్వరరావులతో పాటు దుమ్ముగూడెం మండలంలో పనిచేస్తున్న 105 మంది ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బూర్గంపహాడ్ మండలంలో పలు గ్రామాల్లో పర్యటించిన విజయ్‌గాంధీ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలం కొమ్ముసకిరిపేట తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తలపెట్టబోయే రైతు డిక్లరేషన్ విధివిధానాలను హాథ్ సే హాథ్ జోడో యాత్ర పేరుతో రేవంత్ రెడ్డి చేపడుతున్న పాదయాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలు, హామీలను గ్రామగ్రామాన ఇంటింటికి తిరుగుతూ ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పిస్తూ, స్థానిక సమస్యలపై స్థానిక గ్రామస్తులు, యువతతో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటీసీ సభ్యులు బట్టా విజయ్ గాంధీ వివరించారు. ఈ కార్యక్రమంలో తాటి సత్యనారాయణ, కాక రవి, కాక శ్రీను, తాటి నాగేశ్వరరావు, కుంజ కృష్ణ, తాటి శంకర్, సోయం ప్రసాద్, కణితి చిన్నారావు, బడిశా పెద్దిరజు, బడిశా బాలకృష్ణ, బడిశా రామకృష్ణ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, యువకుల, గాంధీ యువసేనా సభ్యులు, పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ముగ్రం రాంబాబు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్‌ని తక్షణమే తొలగించాలి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



పినపాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్‌ని తక్షణమే తొలగించాలని పినపాక నియోజకవర్గం మండలాల అధ్యక్షులు, పార్లమెంటు కమిటీ సభ్యులు, సమన్వయ కమిటీ సభ్యులు, టిఎన్టియుసి, తెలుగు మహిళ, ఎస్సీ, ఎస్టీ, బీసీ అనుబంధ సంఘాల సీనియర్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో కాసాని జ్ఞానేశ్వర్ అధ్యక్ష బాధ్యతలు తీసుకున్న వారం రోజులకే పార్టీ విధానానికి విరుద్ధంగా తెలుగుదేశం పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ పదవిని తెచ్చుకున్నదని, దానిని వ్యతిరేకిస్తూ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఆనాడు చంద్రబాబునాయుడుకి ఫిర్యాదు చేయగా ఆమెను తొలగించమని ఆదేశించినా కానీ కొంతమంది దళారులు రాష్ట్ర నాయకత్వాన్ని మభ్యపెట్టారని మండిపడ్డారు. ఈ సమావేశంలో బూర్గంపహాడ్ మండల కోఆర్డినేటర్ తాళ్లూరి జగదీశ్వరరావు, అశ్వాపురం మండల కోఆర్డినేటర్ తాలూరి ప్రకాష్‌రావు, మణుగూరు మండల కోఆర్డినేటర్ దొడ్డి కృష్ణ, కరకగూడెం మండల కోఆర్డినేటర్ సిరిశెట్టి కమలాకర్, పినపాక మండల కోఆర్డినేటర్ తోట వెంకటేశ్వర్లు, పార్లమెంటరీ పార్టీ నాయకులు కంచెట్టి వెంకటేశ్వరరావు, కాకర్ల సత్యనారాయణ, తెలుగు మహిళా నాయకురాలు కర్నునిషా బేగం, ఆకుల పద్మ, తెలుగు యువత నాయకులు నెల్లం భాస్కర్‌రావు, ఎస్సీ సెల్ నాయకులు అంతటి గురవయ్య, జజ్జవరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పొదెం వీరయ్య సమక్షంలో భారీ చేరికలు

భద్రాచలం ప్రభాతవార్త:



భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచలం శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య సమక్షంలో బుధవారం భద్రాచలం మండలానికి సంబంధించిన వివిధ పార్టీల నుంచి 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వీరయ్య మాట్లాడుతూ.. బిజెపి, టిఆర్ఎస్ ప్రభుత్వ దొర పరిపాలనతో విసిగి వేసారని, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, కాబట్టే కాంగ్రెస్ పార్టీలోకి ఇంతమంది చేరుతున్నారని, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన పోరాడుతుందని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆయన అన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, మాజీ గ్రంథాలయ ఛైర్మన్ భోగాల శ్రీనివాస్‌రెడ్డి, సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరెల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, రాస మల్ల రాము, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ జలాలు అఖరి ఎకార వరకు వస్తాయి : లింగాల

**బోనకల్, మార్చి 1, ప్రభాతవార్త :** బోనకల్ మండల కేంద్రంలో బోనకల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి బీపీఎల్ (బోనకల్ ప్రీమియర్ లీగ్) ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బోనకల్ రైతులు, ప్రజాప్రతినిధులు సాగర్ కాల్వ సమస్యలు కొన్ని వివరించగా నేరుగా సమస్యలను చూడటానికి సాగర్ కాల్వకు వెళ్ళి బీబీసీ ఆళ్ళపాడు, రావినూతల, చిరునోముల, పోలంపల్లి, లింగాల, వత్సవాయి, బ్రాంచ్ కెనాల్‌లను అధికారులతో రైతులతో కలిసి కాలినడకతో పరిశీలించారు. నేరుగా రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చిన్న చిన్న సమస్యలు రైతులు వివరించగా అధికారులకు



నోట్ చేసుకుని ప్రత్యేక శ్రద్ధతో తక్షణ పరిష్కారం చూపాలని రైతుకు ఆందోలన చెందవద్దని తెలిపారు. ఈ సందర్భంగా నేరుగా సాగర్ కాల్వకు వచ్చి మా సమస్యలను తెలుసుకుని, చూసి అదికారులతో వివరించినందుకు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, కార్యదర్శులు



చేబ్రోలు మల్లికార్జున్‌రావు, మోదుగుల నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు బంధం శ్రీనివాస రావు, రావినూతల సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, యార్లగడ్డ చిన్న నర్సింహా, చావా హన్మంతరావు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్ర తినిధులు టీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, అద్యక్షులు,అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత ఆయుర్వేద నాచురోపతి వైద్య శిబిరం విజయవంతం

## వైద్య సేవలతో పాటు ఉచిత మందులు పంపిణీ

**మధిర, మార్చి 1, ప్రభాతవార్త :** మధిర పట్టణంలోని శ్రీరక్ష ఆయుర్వేద నాచురోపతి వైద్యశాల అధినేత డా॥ బిఎన్ బాబు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా ఆయుర్వేదంలో నాచురోపతి తెరఫీలో విశిష్ట అనుభవం కలిగిన వైద్యులు డి శ్రీనివాస్, ఎం పద్మ, పద్మలు పక్షవాతం, థైరాయిడ్, కీళ్ళనొప్పులు, మోకాళ్ళ నొప్పులు, న్యూరో సమస్యలు ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించి శిబిరానికి వచ్చిన రోగులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ శిబిరానికి వైద్యశాలకు వచ్చే సుదూర ప్రాంతాలకు చెందిన 150మందికి పైగా



అన్ని వయస్సుల వారికి ప్రత్యేకించి వృద్ధులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వైద్యుడు డా॥ బిఎన్ బాబు మాట్లాడుతూ.... ప్రతినెలా ఉచితంగా తమ వైద్యశాల ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఆయుర్వేద నాచురోపతి, హోమియోపతి ఎలక్ట్రో హోమియోపతి ద్వారా ఎటువంటి సైడ్ ఎఫెక్టులు లేకుండా వైద్యాన్ని అందించటం జరుగుతుందని ప్రజలు ప్రాచీన



ప్రాముఖ్యత కలిగిన నాచురోపతి ఆయుర్వేద వైద్యాన్ని గుర్తించి, సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతినెల 1వ తేదీన మధిర పట్టణంలోని చెరుకుమారి వారి వీధిలో గల తమ వైద్యశాల ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి మజ్జిగ త్రాగునీరు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుజాత, మెహర్, వేణుగోపాల్ తదితరులు సేవలు అందించారు.

# తెలంగాణాలో రానున్న ఎన్నికల్లో సత్తా చాటుతాం

## ఇంటింటికి తెదేపాతో ప్రజల వద్దకు.

**మధిర, మార్చి 1, ప్రభాతవార్త :** తెలంగాన రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో తమ సత్తా చాటేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉన్నదని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥ వాసిరెడ్డి రామనాథం, ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ కూరపాటి వెంకటేశ్వరరావు బుధవారం పేర్కొన్నారు. మధిర నియోజకవర్గ కేంద్రంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ ప్రచారంలో భాగంగా కరపత్రాలను సభ్యత్వ పుస్తకాలను నాయకులకు, కార్యకర్తలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పేద బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా సామాజిక ఉపాధి రంగాల్లో అధిక ప్రాధాన్యతనిచ్చిన పార్టీ తెలుగుదేశం అన్నారు.



ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారి ఆత్మగౌరవాన్ని నిలపడంతో పాటు సంక్షేమ పాలనను పథకాలను ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధి బాట వేసిన పార్టీగా ప్రజల్లో విశ్వాసం ఉన్నదని, ఈ నేపథ్యంలోనే ఇంటింటికి వెళ్ళి పార్టీ ప్రచారాన్ని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతం చేయడం ద్వారా రానున్న ఎన్నికలకు సిద్ధం కానున్నాయని వారు తెలిపారు. ఇటీవల మృతి చెందిన మెడికల్ విద్యార్థినీ ప్రీతి, ఇంజనీరింగ్ రక్షిత, నందమూరి తారకరత్న, ఖమ్మం పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు వంగాల రామకోటి సతీమణి సరోజినిల మృతికి సంతాపం తెలిపారు. అనంతరం ఎర్రుపాలెం, మధిర రూరల్, మధిర టౌన్, బోనకల్, చింతకాని, ముదిగొండ మండల కన్వీనర్లకు ఇంటింటి తెలుగుదేశం కిట్లను కూరపాటి వెంకటేశ్వరరావు, డా॥ వాసిరెడ్డి రామనాథంలు అందించారు. అనంతరం శ్రీనగర్ కాలనీలో ఇంటింటికి వెళ్ళి బొట్టు పెట్టి కరపత్రాలు ఇచ్చి సభ్యత్వాలు చేర్పించి తెలుగుదేశం పార్టీ చేసిన కార్యక్రమాలను వివరించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లాది హన్మంతరావు, చెరుకూరి కృష్ణారావు, చేకూరు శేఖర్‌బాబులతో పాటు అన్ని మండలాలకు చెందిన అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కోరం

**కామేపల్లి, మార్చి 1 ప్రభాతవార్త:** కామేపల్లి మాజీ సర్పంచ్ అజ్మీర హరినాయక్ చిన్న కుమారుడు అజ్మీరా చంద్రశేఖర్, రవీనా దంపతుల వివాహ రిసెప్షన్ వేడుకకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్‌లు బుధవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కోరం కనకయ్య నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర రాందాస్‌నాయక్, రైతు



సమన్వయ సమితి మండల కన్వీనర్ ఏ.అచ్చయ్య, జిల్లా, మండల నాయకులు షేక్ ఫతేహమ్మద్, డాక్టర్ భూక్యా రామచంద్రనాయక్, ఏపూరి మహేంద్రకుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీలు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, రాయల లక్ష్మయ్య, గండు సాగర్, ముక్తి సాంబశివరావు, వినోద్, బావుసింగ్, నల్లమోతు వెంకట నర్సయ్య, భూక్యా లాలు, కొర్ర రాములు, తంగెళ్ళపల్లి తిరుపతయ్య, బండి నర్సింహారావు, అజ్మీర రాజునాయక్, టిడిపి రాష్ట్ర నాయకులు తోటకూరి శివయ్య, మండల నాయకులు ముత్తిబోయిన రామ్మూర్తి, కొమ్మినేని సత్యనారాయణ, రాందాస్, వెంకన్న, ఏనుటి రామనర్సయ్య, పాషియా తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**మధిర, మార్చి 1, ప్రభాతవార్త :** అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలని బుధవారం డిమాండ్ చేస్తూ సీఐటీయు ఆధ్వర్యంలో ర్యాలిని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ధర్నాను, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పిలుపులో భాగంగా మధిర ప్రాజెక్టు సీఐటీయు ఆధ్వర్యంలో వైరా, బోనకల్, ఎర్రుపాలెం, మధిర అంగన్వాడీ టీచర్లు, హెల్పర్స్ పాల్గొన్నారు. ఈ ధర్నాలో అంగన్వాడీ టీచర్స్ రాష్ట్ర కార్యదర్శి పి విజయలోక్ష్మి, పి రమ్య, సీఐటీయు రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నర్సింహారావులు మాట్లాడుతూ.... అంగన్వాడీ టీచర్లను హెల్పర్స్ అనేక రకాలుగా పనిభారం పెంచుతున్నారని, పనికి తగ్గట్టు వేతనం వసతులను కల్పించడం లేదన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటీ కేంద్రం తెచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ఐసీడీఎస్ కేంద్రం నిధులు పెంచాలని, జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, అంగన్వాడీ లేబర్ వర్కర్స్ యూనియన్ ఈ డిమాండ్స్‌ను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మధిర, వైరా, బోనకల్లు, ఎర్రుపాలెం, అంగన్వాడీ టీచర్స్ హెల్పర్‌స, చావా పద్మ, మేరీకాంతం, కృష్ణకుమారి, విజయలక్ష్మి, అన్నం వరలక్ష్మి, ద్రౌపతి, సీతాకుమారి, పద్మ, కృష్ణకుమారి, సీఐటీయు నాయకులు, వివిధ సంఘాల నాయకులు, మండవ ఫణీంద్రకుమారి, మందా సైదులు, పడకంటి మురళి, సగ్గుర్తి సంజీవరావు, వడ్రానపు మధు, తెల్లబ్రోలు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి



**మధిర, మార్చి 1, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు 2వ విడత కార్యక్రమాన్ని బుధవారం మధిర మున్సిపాలిటీలోని 21వ వార్డు నందు మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత ప్రారంభించారు. ఈసందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు గ్రామీణ ప్రాంతాల వారు పేదవారు కంటి చూపు లేక ఆస్పత్రికి వెళ్ళి చూయించుకునే ఆర్థిక స్తోమత లేక బాధపడుతున్నటువంటి వారి కోసం వైద్యులు గ్రామానికి వెళ్ళి కళ్ళు పరీక్ష చేసి సమస్యకు సంబంధించిన కళ్ళజోడు ఉచితంగా పంపిణీ చేసి కార్యక్రమం కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో 21వ వార్డు కౌన్సిలర్ ఎర్రగుంట్ల లక్ష్మీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఆర్పీఎం చర్చి ఫాదర్ శాంతకుమార్, డా॥ పురుషోత్తం, ప్రభుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరస్వామి కళ్యాణ వేడుకలు ప్రారంభం

**కామేపల్లి.:** పండితాపురం గ్రామంలో 4రోజులు పాటు జరగనున్న పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు బుధవారం వైభవంగా ప్రారంభమైయ్యాయి. తొలిరోజు తోరణాలంకరణ, పెండ్లి కుమారుని చేయుట, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపన, ధ్వజారోహణను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కొండాయిగూడెం, కొమ్మినేపల్లి, పండితాపురం భక్తులు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ప్రారంభమైన వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

పాల్వంచ, మార్చి 1 - ప్రభాతవార్త:



పాత పాల్వంచలో పేరొందిన దేవాలయం శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 6 రోజులు నిర్వహించనున్న పుష్కర బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఆలయ పూజారి కందాల సింహాద్రి ఆనందకుమారాచార్యులు ఆధ్వర్యంలో మొదటి రోజు పూజా కార్యక్రమాలు ప్రారంభించి పాత పాల్వంచలోని మైసమ్మతల్లి దేవాలయం, షిరిడిసాయిబాబా దేవాలయం, ఆంజనేయ స్వామి దేవాలయం, బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి దేవుళ్లకు చీరె, సారె, పట్టు బట్టలు పెట్టారు. ఈ పూజలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సత్యనారాయణ, కిలారి సుజాత, నక్కుబాయమ్మ, సత్యవతి, రత్నమ్మ, ముత్యాల కోటేశ్వరరావు, వంగా రమేష్, గడదేశి వెంకట్, వెలిగంటి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో బంగారు పతకం సాధించిన ఏఐఎంఎస్ విద్యార్థి

పాల్వంచ, మార్చి 1 - ప్రభాతవార్త:



కల్లూరులో జరిగిన పదవ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్ షిప్‌లో ఆదర్శ ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ విద్యార్థి బంగారు పతకం సాధించాడు. 11 సంవత్సరాల కేటగిరిలో కరాటే విభాగంలో ఆదర్శ ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ పాల్వంచకు చెందిన ఆరవ తరగతి విద్యార్థి డి.అఖిల్ బంగారు పతకాన్ని సాధించాడు. ఈ విద్యార్థిని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

## శ్యామల గోపాలం సొసైటీ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు జీవితభీమా

పాల్వంచ, మార్చి 1 - ప్రభాతవార్త:

పట్టణ పరిధిలోని శ్యామల గోపాలం సొసైటీ ఆధ్వర్యంలో పాల్వంచలోని 101 మంది ఆటో డ్రైవర్లకు ఆరోగ్య బీమా, ప్రమాదబీమా పత్రాలను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ అందించారు. పాల్వంచ మండల పరిధిలోని బసవతారక కాలనీ శ్యామలం గోపాలం సొసైటీ డైరెక్టర్ సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ... ఆటోలోకు నేడు ప్రతీ మనిషి జీవితంలో ఎంతో సంబంధం ఉందని, తాను చిన్ననాడు ఆటోలతోనే ఎక్కువ అనుబంధం కలిగి స్కూల్‌కు వెళ్లే దగ్గర నుంచి అనేక సంవత్సరాల పాటు కుటుంబాలతో సహా ఆటోలో ప్రయాణించిన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లని ఆరోగ్య పత్రాలను పొందడం, అందుకు శ్యామలా ఫౌండేషన్ కోట్లాది రూపాయల బీమాను కల్పించడం ఎంతో అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండస్ ఇండ్‌బ్యాంక్ అధికారి చైతన్య, డాక్టర్ ప్రవీణ్‌రెడ్డి, డాక్టర్ నవీన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ముత్తయ్య, శివారెడ్డి, చంద్రుపట్ల శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, నాగచైతన్య,

# విద్యార్థుల కన్నా.. విందు మిన్నా...

- రోడ్ల వెంట పిల్లలు...
జల్సాలో పంతుమ్మ
- నిలదీసేందుకు వెళ్లిన తల్లిదండ్రులపై దౌర్జన్యానికి పాల్పడిన వైనం
- ఆ ఉపాధ్యాయురాలిని తొలగించాలని తల్లిదండ్రుల నిరసన
- కలెక్టర్ నజర్ ఉన్నా... బేఫికర్

చంద్రుగొండ, మార్చి 1 - ప్రభాతవార్త:




ఉపాధ్యాయుల ప్రభావం విద్యార్థుల జీవితంపై ఎంతో ఉంటుంది. బాల్యంలో విద్యార్థి ఉపాధ్యాయుల నుంచి చాలా నేర్చుకుంటారు. ఆదర్శంతమైన ఉపాధ్యాయుల జీవితం విద్యార్థులను ఎంతగానో ప్రభావితం చేస్తుంది. ఆరోగ్యకరమైన జీవితం, ప్రతిభతోకూడిన బోధన, నేరునవతో కూడిన సంభాషణ చాతుర్యం ఇంకా సహనం, ప్రశాంతత, ఈ లక్షణాలు పుష్కలంగా ఉన్న ఉపాధ్యాయులే విద్యార్థులను అమితంగా ఆకర్షించగలరు. విలువలతో కూడిన ఉపాధ్యాయుని జీవితం విద్యార్థులకు అధికంగా న చ్చా ర్తి ని న్తుంది. విలువలకు తిలోదకాలు ఇవ్వని ఉపాధ్యాయుని జీవితం విద్యార్థికి స్ఫూర్తినిస్తుంది. ఉపాధ్యాయుని ఆరోగ్య ప్రదమైన జీవితం విద్యార్థులకు ఎప్పటికీ ఆదర్శమే. ఇటువంటి జీవితాన్ని గడిపే ఉపాధ్యాయుడిని చూసి విద్యార్థులు స్ఫూర్తిని పొంది మంచి జీవితాన్ని గడపటానికి ప్రయత్నిస్తారు. చక్కటి చిరునవ్వు, సహనం, అలసట లేని బోధన ఇంకా సంఘంలో మంచి పేరు ప్రతిష్టలు ఉన్న ఉపాధ్యాయులే విద్యార్థులకు స్ఫూర్తినిసానతరు. వివరంగా చెప్పాలంటే అధిక సహనం, నేరునవతో కూడిన బోధన, చెడు అలవాట్లు ఏని జీవితం, మంచి సంభాషణ చాతుర్యం, సంఘం పట్ల, పెద్దల పట్ల అణకువ, దేశంపై ప్రేమ, ఉపాధ్యాఉలలోని ఇటువంటి లక్షణాలే విద్యార్థులకు అధికంగా స్ఫూర్తినిస్తాయి. కానీ అందుకు భిన్నంగా నేటి సమాజంలో ఉపాధ్యాయులంటే పూర్తిగా గౌరవ మర్యాదలు తగ్గాయి. అందుకు కారణం కొంత మంది కక్కుర్తి పడే పంతుళ్లతోనే అవమానం పాలు కావాల్సి వస్తుందని కొంతమంది సిన్సియర్ టీచర్లు బాధపడుతున్నారు. చంద్రుగొండ మండలంలో మరోసారి విద్యార్థులను ఇంటికి పంపి విందు భోజనానికి వెళ్లిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. మరిన్ని వివరాల్లోకి వెళితే... చంద్రుగొండ మండలం చంద్రుగొండ కాంప్లెక్స్ దామరచర్ల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 46 మంది విద్యార్థులకు గాను ముగ్గురు ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్నారు. డిప్యుటేషన్‌పై చంద్రుగొండ అంబేద్కర్ కాలనీ పాఠశాలకు అరుణ బదిలీ కాగా ఉన్న ఇద్దరు ఉపాధ్యాయుల్లో హెచ్ఎంగా శ్రీరాములతో పాటు నీలావతి విద్యార్థులకు విద్యను బోధిస్తున్నారు. కాగా మంగళవారం చంద్రుగొండ కాంప్లెక్స్‌లో ఉన్న పాఠశాలల ఉపాధ్యాయులకు టీసీ క్లాసులతో పాటు సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం ఆనందకుమార్ ఆదేశాల మేరకు ఆయా పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు, ఇద్దరు విద్యార్థులు మాత్రమే హాజరుకావాల్సిందిగా తెలిపినట్లు సమాచారం. దామరచర్ల పాఠశాల నుంచి శ్రీరాములు వెళ్లగా వివిధ పాఠశాలల నుంచి టీసీ క్లాసులకు వచ్చిన వారందరికీ విందు భోజనాలు ఏర్పాటు చేయడంతో ఆ విందు భోజనానికి వెళ్లేందుకు నీలావతి విద్యార్థులను ఇంటికి పంపించి చంద్రుగొండలో జరుగుతున్న విందుకు హాజరయ్యారు. మరో రెండు మూడు నెలల్లో ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉపాధ్యాయుల బదిలీలు ఉన్నందున అందరూ ఒకే వేదికపై వచ్చి విందు భోజనాలతో పాటు సంబరాల్లో మునిగితేలారు. అనంతరం నీలావతి మధ్యాహ్నం మూడు నుంచి నాలుగు గంటల మధ్యలో ఎవరికి అనుమానం రాకుండా బడికి వచ్చి కొంతసేపు సేద తీర్చుకొని వెళ్లి నట్లు కొం దరు విద్యా ర్థులు తెలిపా రు. మధ్యా హ్న మే విద్యార్థులను ఇంటికి



పంపడంతో కొందరు విద్యార్థులు తమ తల్లిదండ్రులు ఇంటి వదనద లేకపోవడంతో జాతీయ రహదారిపై నడుచుకుంటు వెళ్తుండగా వీధి కుక్కలు తరమడంతో ఆ పక్కనే ఉన్న కొందరు కాపాడి తమ తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో తల్లిదండ్రులు ఒక్కసారిగా నివ్వెరపోయి అదేంటి పాప బడిలో ఉండాల్సిన సమయంలో బయట ఉండటం ఏంటని హుటాహుటిన అక్కడికి చేరుకోగా అసలు విషయం బయటకు వచ్చింది. గ్రామంలో మరికొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను వెతుకులాట పనులో పడ్డారు. తమ పిల్లలను మేడం ఇంటికి పంపించివేశారని పేర్కొన్నారు. బుధవారం విద్యార్థులు, తల్లిదండ్రులు 20 మందికి పైగా బడి ముందు బైఠాయించి పంతులమ్మను నిలదీశారు. తమపై దౌర్జన్యం చేయబోవడంతో చేసేమీ లేక ప్రభాతవార్తకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి వెళ్లిన విలేఖరికి ఆశ్చర్యపోయే నిజాలు తెలిశాయి. బడిబంద్ చేసి విందు భోజనానికి వెళ్లిన బడి పంతులమ్మను వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా రాష్ట్ర ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి మన ఊరు మన బడి అనే కార్యక్రమంతో ఈబడికి రూ.20 లక్షలతో సుందరంగా తీర్చిదిద్దారు. మరో కొన్ని లక్షల వ్యయంతో రోడ్డు ప్రమాదాలు జరగకుండా విద్యార్థులు రోడ్డు దాటేందుకు పై ఓవర్ బ్రిడ్జిని కూడా నిర్మించబోతున్నారు. విద్యార్థులకు చదువు నేర్పించాలని, లక్షలతో పాటు ఉపాధ్యాయులకు లక్షల రూపాయలు జీతాలు ఇచ్చి తమ పిల్లలకు చదువు నేర్పాలని ప్రభుత్వం వీరికి జీతాలు ఇస్తుంటే వీరు మాత్రం విద్యార్థులను ఇళ్లకు పంపించి విందు భోజనాలు, సంబరాల్లో మునిగితేలుతున్న పంతుమ్మను విధుల నుంచి తొలగించాలని ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. లేని యెడల కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు. ఇదిలా ఉండగా మండలంలో ఉన్న మన ఊరు మనబడి అనే కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా దామరచర్ల పాఠశాలను ఎంచుకోవడం, ఆ పాఠశాలలోనే పనులు పరిశీలించిన క్రమంలో ఉపాధ్యాయులు తీరు బాగోలేదని హెచ్చరించిన కలెక్టర్ ఆదేశాలు సైతం లెక్కచేయకుండా ఈ పాఠశాలలో ఈ సంఘటన జరగడం దురదృష్టకరం. చూడాలా మరి కలెక్టర్ పంతుమ్మపై కన్నెర్ర చేస్తారా లేదో వేచి చూద్దాం. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మల్లేష్, చెన్నారావు, బి.రాము, ఎండీ ఖైరులా, గౌర వెంకటమ్మ, ముత్తయ్య, చిన్న సత్యం, వెంకటలక్ష్మీ, అరుణ, యశోద ధనలక్ష్మీ, రమేష్, హసీనా, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

**- బడిబందు చేసిన మాట వాస్తవమే : పాఠశాల చైర్మన్ చెన్నారావు**

మంగళవారం మధ్యాహ్నం బడి బందు చేసిన మాట వాస్తవమే. బడిలో ఉన్న విద్యార్థులను ఇంటికి పంపించి విందు భోజనానికి నీలావతి ఉపాధ్యాయురాలు వెళ్లినట్లు పాఠశాల చైర్మన్ చెన్నారావు తెలిపారు. బడిబంద్ చేసి విందు భోజనానికి వెళ్లిన నీలావతిపై చర్యలు తీసుకోవాలని డీఈవోను కోరారు. చిన్నపిల్లలు అని కూడా చూడకుండా అసభ్యకరంగా విద్యార్థులను తిడుతున్నారు. విద్యార్థి తండ్రి మల్లేష్ ఈ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్ చదువు సరిగా నేర్పకపోగా చిన్న పిల్లలు అని కూడా చూడకుండా అసభ్యకర పదజాలాలతో తిడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండ్ల వద్ద తల్లిదండ్రులకు తెలిపితే పిల్లలను తీవ్రంగా హింసిస్తున్నారని విద్యార్థులు వాపోతున్నారు. బడిబంద్ చేసి విద్యార్థులను ఇంటికి పంపిన నీలావతిపై సరైన నిర్ణయం తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆయన డిమాండ్ చేశారు.

**- పంతులమ్మపై కఠిన చర్యలు తీసుకోకపోతే కలెక్టర్‌ని కలుస్తాం : విద్యార్థి తండ్రి మల్లేష్**

విద్యార్థులను ఇంటికి పంపించి విందు భోజనానికి వెళ్లిన పంతులమ్మపై కఠిన చర్యలు తీసుకోకపోతే కలెక్టర్ నైనా కలుస్తామని హెచ్చరించారు. తమ పిల్లలను మధ్యాహ్నమే బడి నుంచి ఇంటికి పంపించడంతో ఇంటి వద్ద ఎవరూ లేకపోవడంతో రోడ్డు వెంట వెళ్తున్న మా పాపపై కుక్కలు దాడి చేయబోతే దగ్గరలో ఉన్న వారు కాపాడినట్లు తెలిపారు. ఏదైనా జరగకూడనిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**- పంతులమ్మ నీలావతి ఏమంటున్నారంటూ....**

తాను హెచ్ఎం అనుమతులతోనే మధ్యాహ్నం సమయంలో చంద్రుగొండలో విందు భోజనానికి వెళ్లినట్లు నీలావతి వివరణ ఇచ్చారు. భోజనం అనంతరం మరల పాఠశాల వదనదకు వెళ్లినట్లు ఆమె తెలిపారు.

**- కాంప్లెక్స్ హెచ్ఎం వివరణ కోరగా...**

చంద్రుగొండ కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలల ఉపాధ్యాయులకు చంద్రుగొండ టీసీ క్లాసులకు ఆయా పాఠశాలల నుంచి ఒక్క ఉపాధ్యాయుడు హాజరు కావాల్సిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అందులోనే భాగంగా దామచర్ల పాఠశాల నుంచి హెచ్ఎం శ్రీరాములకు మాత్రమే టీసీ క్లాసులకు అనుమతి ఉందన్నారు. నీలావతి టీచర్‌కు నేను ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని చెప్పారు. అయినా ఒక్కరే ఉన్న పాఠశాలలను బంద్ చేసి ఎవరు ఎలాంటి టీసీ క్లాసులకైనా అనుమతించబడదు. బడి బంద్ చేసినట్లు తెలిస్తే ఉన్నతాధికారులకు తమపై నివేదిక పంపిస్తామన్నారు.

# పదవీ విరమణ పొందిన అధికారులకు సన్మానం




*కొత్తగూడెం, మార్చి 1 - ప్రభాతవార్త:*

రిటైర్డ్ జీఎం పర్సనల్ ఆనందరావు, బేతిరాజులను సింగరేణి యాజమాన్యం పర్సనల్ విభాగం ఆధ్వర్యంలో సన్మానించారు. అందెల ఆనందరావు అందరి ఆనందరావు అని యాజమాన్యం, యూనియన్ ప్రతినిధులు, కార్మికులు సంయుక్తంగా సన్మానించి వీడ్కోలు పలికారు. సుమారు 35 సంవత్సరాల పాటు పనిచేసి జీఎం పర్సనల్ ఐఆర్‌పీఎగా పదవీ విరమణ చేశారని అన్నారు. ఆయన సేవలను కొనియాడారు. అదే విధంగా సీనియర్ పీవోగా పనిచేస్తున్న బేతిరాజు కూడా పదవీ విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్ కవితా నాయుడు, బీఆర్ దీక్షితులు, డీజీఎం పర్సనల్‌లు కే.శ్రీనివాసరావు, దన్పాల్ శ్రీనివాస్, జీవీ కిరణ్‌కుమార్, అజయ్‌కుమార్, వేణుగోపాల్, ఎస్‌వీ రావు, వరప్రసాద్, వైవీఎల్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించాలి

**- అధికారులతో చర్చించిన రజాక్**

*కొత్తగూడెం, మార్చి 1 - ప్రభాతవార్త:*



గత కొంత కాలంగా కాలనీ వాసులకు మంచినీటి సరఫరాలో ఏర్పడ్డ అడ్డంకుల వల్ల కాలనీ వాసులు తీవ్ర మంచినీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎండీ రజాక్, కూసన వీరభద్రం అధికారులతో చర్చించారు. 5 షాఫ్ట్ పంప్‌హౌస్ వద్ద 75 హెచ్‌పీ పంప్ ఎరిక్షన్, వీకే 7 మైన్ వద్ద 350 హెచ్‌పీ పంప్ ఎరక్షన్‌ను వెంటనే చేపట్టి మెయిన్ ఫిల్టర్ బెడ్‌కు సరిపడా నీటిని సప్లై చేసి కాలనీవాసుల నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులతో మాట్లాడారు. స్పందించిన అధికారులు అవసరమైనటువంటి పంప్‌లను వెంటనే ఏర్పాటు చేసి కాలనీ వాసులకు నీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్ రవీందర్, ఏజీఎం సివిల్ సూర్యనారాయణ, ఫోర్‌మెన్ శ్రీనివాస్, చిలక రాజయ్య, సమ్మయ్య, మహేష్, స్టీఫెన్ ప్రభాకర్, ఇస్మాయిల్, చిరంజీవి, రమాకాంత్, రెహమాన్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ జన్మదిన వేడుకలు

**- పాల్గొన్న ఎమ్మెల్యే రాములు నాయక్**

*జూలూరుపాడు, మార్చి 1 - ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని స్థానిక ఏవీఆర్ పంక్షన్ హాల్‌లో సంత్ సేవాలాల్ మహారాజ్ జన్మదిన వేడుకలను సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు రవిశంకర్ చౌహాన్, జిల్లా బాధ్యుడు భూక్యా రాందాస్ నాయక్‌ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. వైరా ఎమ్మెల్యే లావుడ్యారాములు నాయక్ పాల్గొని భోగ్‌బండారో చేశారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావుడ్యా సోనీ, పాపకొల్లు శివాలయం కమిటీ చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు, నున్న రంగారావు, చౌడం నరసింహారావు, సర్పంచ్ సావిత్రి, చింతల్‌తండా సర్పంచ్ భూక్యా రాములు, బోద్యాతండా సర్పంచ్ లావుడ్యా కిషన్‌లాల్, షేక్ మైబు, రామిశెట్టి నాగేశ్వరరావు, మోదుగు రామకృష్ణ, దుద్దుకూరి కృష్ణప్రసాద్, మాచినేని సత్యం పాల్గొన్నారు.



## జీవీ ప్రసాద్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

*కొత్తగూడెం టౌన్, మార్చి 1 - ప్రభాతవార్త:*




ప్రముఖ న్యాయవాది జీవీ ప్రసాద్ తల్లి బుధవారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆయన స్వగృహమైన దామచర్లకు వెళ్లి ఆయన తల్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చి ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఆయన వెంట జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, కాసుల వెంకట్, కేకే శ్రీను, పోస్టాఫీస్ వాసు, రజాక్, సురేష్‌లు పాల్గొన్నారు.

## ప్రజల కోసం.. ప్రగతి కోసం... ఇంటింటికీ తెలుగుదేశం

**- టీడీపీ ప్రచారం ముమ్మరం చేసిన ఆరెం రామయ్య**

*జూలూరుపాడు, మార్చి 1 - ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికీ టీడీపీ ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. టీడీపీ సభ్యత్వాలు నమోదు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలు మొదలు నారా చంద్రబాబు నాయుడు హయాంలో జరిగిన పురోగతిని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ టీడీపీ నాయకుడు ఆరెం రామయ్య మాట్లాడుతూ... సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో 29 మార్చి 1982వ తేదీన టీడీపీని స్థాపించారని, అనతి కాలంలోనే చైతన్య రథంపై సుడిగాలి పర్యటన చేసి తొమ్మిది నెలల్లోనే టీడీపీ అధికారంలోకి ఎన్టీఆర్ తీసుకొచ్చారని అన్నారు. పటేల్, పట్వారి వ్యవస్థలో నిర్మూలన చేసి తద్వారా తెలంగాణలో బడుగు బలహీన వర్గాలకు స్వేచ్ఛ, స్వతంత్రాలు ఇచ్చి మాండలిక వ్యవస్థ ద్వారా ప్రజల వదనదకే పాలన తెచ్చిందని గుర్తు చేశారు. ప్రజలందరికీ టీడీపీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రోకటి రంగారావు, తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు, వడ్డే వెంకటనారాయణ, చలమల గోవిందు, మనుబోడు కోడిమరాజు, లకావత్ చిన్న, బానోత్ భగ్యా, చలమల లక్ష్మీనారాయణ, నిమ్మటూరి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.




## ఘనంగా ప్రారంభమైన వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

*పాల్వంచ, మార్చి 1 - ప్రభాతవార్త:*



పాత పాల్వంచలో పేరొందిన దేవాలయం శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 6 రోజులు నిర్వహించనున్న పుష్కర బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఆలయ పూజారి కందాల సింహాద్రి ఆనందకుమారాచార్యులు ఆధ్వర్యంలో మొదటి రోజు పూజా కార్యక్రమాలు ప్రారంభించి పాత పాల్వంచలోని మైసమ్మతల్లి దేవాలయం, షిరిడిసాయిబాబా దేవాలయం, ఆంజనేయ స్వామి దేవాలయం, బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి దేవుళ్లకు చీరె, సారె, పట్టు బట్టలు పెట్టారు. ఈ పూజలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సత్య నారాయణ, కిలారి సుజాత, సక్కుబాయమ్మ, సత్యవతి, రత్నమ్మ, ముత్యాల కోటేశ్వరరావు, వంగా రమేష్, గడదేశి వెంకట్, వెలిగంటి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## డయల యువర్ ఎస్పీ కార్యక్రమం ద్వారా ప్రజావాణి

*కొత్తగూడెం, మార్చి 1 - ప్రభాతవార్త:*




జిల్లా ఎస్పీ కార్యాలయంలో బుధవారం డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ స్వయంగా పాల్గొని ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఉదయం 11.30 గంటల నుంచి 12.30 గంటల వరకు ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా నలుమూలల నుంచి మొత్తం 17 మంది ఫిర్యాదులు, సమస్యలను స్వీకరించారు. బాధితుల సమస్యల పరిష్కారం కోసం వెంటనే అధికారులు చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేశారు. ఈ సమయంలో ఫోన్ ద్వారా తమ సమస్యలను తెలుపుకోలేని బాధితులు ఎస్పీ కార్యాలయానికి వచ్చి నేరుగా తమను సంప్రదించవచ్చని అన్నారు. 5 మంది భూ తగాదాల గురించి, 8 మంది వ్యక్తిగత ఫ్యామిలీ సమస్యల గురించి, నలుగురు ప్రజా సమస్యల గురించి తెలుపుకున్నారు.

## జీఎం పర్సనల్ (ఐఆర్, పీఎం)గా బాధ్యతలు చేపట్టిన కుమార్‌రెడ్డి

*కొత్తగూడెం, మార్చి 1 - ప్రభాతవార్త:*

కార్పొరేట్ జీఎం పర్సనల్ (ఈఈ అండ్ సీఎస్ఆర్)గా విధులు నిర్వహిస్తున్న కుమార్‌రెడ్డికి జీఎం పర్సనల్ (ఐఆర్ పీఎం)గా అదనపు బాధ్యతలు ఇస్తూ ఇటీవల యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. వివిధ ఏరియాల్లో వివిధ హోదాల్లో పదవులు చేపట్టి కార్పొరేట్ సెక్యూరిటీ జీఎంగా బాధ్యతలు చేపట్టి ప్రస్తుతం జీఎం పర్సనల్ ఈఈ సీఎస్ఆర్‌గా ఉన్న కుమార్‌రెడ్డి బుధవారం నుంచి అదనపు బాధ్యతల్లో కొనసాగనున్నారు.

# శ్రీరామనవమి, పుష్కర్ పట్టాభిషేకం ఏర్పాట్లు ఘనంగా నిర్వహించాలి

## -భద్రాచలం ఆర్డీఓ రత్న కళ్యాణి



**భద్రాచలం ప్రభాతవార్త:**

30 మార్చి శ్రీరామనవమి, 31 మార్చి పుష్కర్ పట్టాభిషేకం మహోత్సవం కార్యక్రమానికి రాష్ట్రం నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున, ప్రతి భక్తుడు స్వామివారి కళ్యాణ వేడుకలను కనులారా వీక్షించేలా అధికారులు ఏర్పాటులు ఘనంగా చేయాలని భద్రాచలం ఆర్డీఓ రత్న కళ్యాణి సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం తన ఛాంబర్లో శ్రీరామనవమి, పుష్కర పట్టాభిషేకం మహోత్సవాల ఏర్పాట్లపై డివిజన స్థాయి అధికారులతో చేపడుతున్న పనుల గురించి శాఖల



వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఫిబ్రవరి 20వ తేదీన జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి అధికారులతో శ్రీరామనవమి, పుష్కరపట్టాభిషేకం మహోత్సవాల ఏర్పాట్లపై శాఖల వారిగా అధికారులు తీసుకోవలసిన చర్యలు గురించి అడిగి తెలుసుకుని, గత ఏడాది స్ఫూర్తితో ఉత్సవాలను దిగ్విజయంగా నిర్వహించాలన్నారు. మార్చి 30న శ్రీరామనవమి, 31న పుష్కర పట్టాభిషేకం నిర్వహించనున్న మిథిలా స్టేడియంలో సెక్టార ప్రణాళిక పక్కాగా తయారు చేయాలని, భక్తుల నియంత్రణకు ఆరీ కేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రతి సెక్టార్కు పర్యవేక్షకులుగా ఓ జిల్లా అధికారిని ప్రత్యేకంగా నియమించినందున దానిని పర్యవేక్షించడం చాలా ముఖ్యమని అన్నారు. మారిచ 25 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, మార్చి 1 తేదీ నుంచి భక్తులు టిక్కెట్లు కొనుగోలు చేసేందుకు ఆన్లైనలో అందుబాటులో వచ్చినందున ప్రజలందరికీ తెలిసే విధంగా పేపర్ ప్రకటనలు సంబంధిత అధికారి జారీ చేస్తూ ఉండాలని అన్నారు. టిక్కెట్లు కొనుగోలు చేసేందుకు కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీఓ కార్యాలయాల్లో కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, అలాగే పోస్టల్, మీసేవ కేంద్రాలు ద్వారా కూడా భక్తులకు స్వామి వారి ప్రసాదాలు చేరవేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా భారీ కేడింగ్ ఏర్పాటు, గజ ఈతగాళ్లను, నాటు పడవలను సిద్ధం చేసుకోవాలని, సంబంధిత అధికారికి సూచించారు. ప్రస్తుతం ఎండాకాలం నడుస్తున్నందున ఎండ నుంచి భక్తులు ఉపశమనం పొందేందుకు మజ్జిగ, మంచినీరు సరఫరా చేయాలని అలాగే తినుబండారాలు అధిక ధరలకు విక్రయించకుండా చూడాలని అన్నారు. అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేసి, 108 వాహనాలను అందుబాటులో ఉంచుకోవాలని, తప్పనిసరిగా భక్తులు ఉండే చోట మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, వైద్యశాక అధికారులకు సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధికంగా వస్తున్నందున ముఖ్యమైన ప్రదేశాలలో సమాచార కేంద్రాల ఏర్పాటు తప్పనిసరిగా జిల్లా పౌర సంబందాల అధికారి చూసుకోవాలని అన్నారు. శ్రీరామ నవమి ఏర్పాట్ల విషయంలో అధికారులందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారికి అప్పగింఇన పనులను కలెక్టర ఇచ్చిన సూచనలు సలహాలు పాటించి ఈనెల 25వ తేదీ నాటికి పూర్తయేయలా చేసి, భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటుల ఘనంగా చేసి స్వామి వారి కళ్యాణం పట్టాభిషేకం కనులారా వీక్షించి సంతోషంగా వారివారి గ్రామాలకు సురక్షితంగా చేరే విధంగా చూసే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర అండ్ ఇడిఈ హరిలాల్, ఎక్సైజ్ శాఖ అధికారి రఫీ మునిఫా బేగం, ఏడిఎంహెచ్ఓ రాజ్‌కుమార్, ఫైర ఆఫీసర్ శ్రీనివాస్, టెంపుల్ ఏఈ అజయ్‌కుమార్, టిఎస్ఆర్టిసి డిఎం రామారావు, డిఈ ఇరిగేషన్ మధుసూదన్ రావు, మిషన్ భగీరథ శ్రీనివాసరావు, సిఐ నాగరాజు, ట్రాఫిక్ ఎస్ఐ విఎన్‌రావు, ఐటిసి మేనేజర చంగల్ రావు, దేవస్థానం ఈఈ రవీందర్, గ్రామపంచాయతీ ఈవో వెంకటేశ్వర్లు, భద్రాచలం తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్, బూర్గంపహాడ్ తహసిల్దార్ భగవాన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన ప్రతిపక్ష కాంగ్రెస్‌పార్టీపై దాడి చేయడం అప్రజాస్వామికం

## -పోలీసుల సమక్షంలోనే దాడి జరగడం శోచనీయం

## -దాడులకు పాల్పడిన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలి

## -పీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య

**భద్రాచలం, ప్రభాతవార్త :**

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి భూపాలపల్లిలో మంగళవారం నిర్వహించిన హాత్ సే హాత్ జోడో కార్నర్ మీటింగ్ సభపై బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్పడిన దాడిని పీసీసీ ప్రధాన కార్యదర్శి, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య బుధవారం తీవ్రంగా ఖండించారు. ప్రధాన ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీపై జరిగిన దాడి అప్రజాస్వామికమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి రాజకీయ పార్టీ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించుకునే హక్కు భారత రాజ్యాంగం ఇచ్చిందన్నారు. భౌతిక దారులకు పాల్పడే సంస్కృతి ప్రజాస్వామ్యంలో మంచిది కాదన్న విషయాన్ని అదికార పార్టీ నాయకులు గ్రహించాలన్నారు. దాడులకు పాల్పడిన వారిని చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపైన దాడి జరగడం శోచనీయమని పేర్కొన్నారు. అధికార పార్టీకి పోలీసులు పక్షపాతిగా వ్యవహరించనట్లు భూపాలపల్లిలో కాంగ్రెస్ సభపై జరిగిన దాడి కనిపిస్తున్నదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరికి అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని పోలీసులు గ్రహించాలని సూచించారు. పోలీసులు నిష్పక్షపాత్రంగా విధులు నిర్వహించడం సమాజానికి మంచిదని అన్నారు. ఈ దాడిని ఖండించిన వారిలో భద్రాచలం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగాల శ్రీనివాసరెడ్డి, సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలి

## -కేజీటూపీజీ జేఏసీ కన్వీనర్ తిప్పారెడ్డి విజయభాస్కర్‌రెడ్డి

## -శ్రీవిజ్ఞాన్ స్కూల్ ఘనంగా వార్షికోత్సవం

## -ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 1 :**

విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలని,



తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు కీర్తి



ప్రతిష్టలు తీసుకురావాలని, పిల్లలను, తల్లిదండ్రులు చదువులో ప్రోత్సహించాలని కేజీటూపీజీ రాష్ట్ర జేఏసీ కన్వీనర్ తిప్పారెడ్డి విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామం నందు శ్రీ విజ్ఞాన్ స్కూల్ నందు ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యపై పెట్టి ఖర్చు భారంగా కాకుండా పెట్టుబడిగా భావించినట్లయితే భవిష్యత్తులో బంగారు ఫలితాలు పొందగలుగుతారన్నారు. విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థులను పోటీ పరీక్షలకు అనుగుణంగా ఇప్పటి నుండే తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం కరస్పాండెంట్ ఎస్.సాంబశివరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో విజ్ఞానాన్ని వెలికి తీయడం కోసం కార్పొరేట్ స్థాయిలో విద్య అందించేందుకు అనేక విద్య ప్రతిభ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందజేస్తూ భవిష్యత్తుకు భరోసాగా ఉంటున్నామన్నారు. తొలుత విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు



ఆకట్టుకోగా డైరెక్టర్లతో కలిసి వారు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ విద్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ పుచ్చకాయల శంకర్, శ్రీ విజ్ఞాన్ స్కూల్ డైరెక్టర్లు సురేష్, శశికిరణ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామయ్య సన్నిధిలో మజ్జిగ పంపిణీ ప్రారంభం



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి ఎండలలో వచ్చే భక్తులను సౌకర్యార్థం బుధవారం దేవస్థాన అధికారులు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు మాట్లాడుతూ .. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి వచ్చే భక్తులు ముందుగా పుణ్యనది గోదావరిలో స్నానమాచరిస్తారని, స్నానమాచరించిన తరువాత ఇసుక వేచిలో రామయ్య దర్శనార్థం సన్నిధికి చేరుకుంటారని, సన్నిధికి చేరుకున్నాక వారికి ఈ మజ్జిగ పంపిణీ చేయడం ద్వారా ఉపశమనం చెందుతారని అన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో ఏఈవోలు శ్రావణ్‌కుమార్, భవాని రామకృష్ణ, సూపరింటెండెంట్ సాయిబాబు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రామారావు, వేద పండితులు ప్రసాద్, కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు అండగా సీఎం కేసీఆర్

## -కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన రేగా



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
బూర్గంపహాడ్ మండలంలోని ఇరవెండి గ్రామంలో తహసిల్దార్ భగవాన్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం సుమారు 70 మంది కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు సుమారు రూ.70 లక్షల విలువ గల చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణంల చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం దేశానికి ఆదర్శం అని అన్నారు. కళ్యాణలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళ్యాణలక్ష్మి పథకంతో పేదింటి ఆడబిడ్డల పెండ్లికి రూ.1,00,116లు ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, రాష్ట్రంలోని మహిళల సంక్షేమానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మహిళల కోసం ప్రభుత్వం కొత్త కార్యక్రమాలు చేపడుతుందని, ప్రభుత్వం కార్యక్రమాలను, పథకాలను ఉపయోగించుకుని మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, మండల పార్టీ అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎంపీపీ



**పినపాక ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు కృషితో మంజూరు అయిన సిసి రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ గుమ్మడి గాంధీ బుధవారం ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మారుమూల గ్రామాలలో సైతం రోడ్లను నిర్మించి ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో ఎన్నో రూ.కోట్ల నిధులతో మంజూరు చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విఫ్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు రేగా కాంతారావు ప్రత్యేక చొరవతో మండల వ్యాప్తంగా గ్రామా పంచాయతీలకు సిసి రోడ్లను మంజూరు చేశారని అన్నారు. అందులో భాగంగా ఇ.బయ్యారం గ్రామపంచాయతీలో 10 సీసీ రోడ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. పినపాక మండల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావుకు మండల ప్రజల తరపున, ప్రజాప్రతినిధుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు పగడాల సతీష్‌రెడ్డి, పొలిశెట్టి సత్తిబాబు, పిఎసిఎస్ అధ్యక్షుడు రవి శేఖర్‌వర్మ, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు కొండేరు నాగభూషణం, జానంపేట ఎంపీటీసీ హరీష్, పంచాయతీ వార్డు మెంబర్లు ముల్లంగి వెంకటరెడ్డి, పార్టీ మండల నాయకులు కృష్ణారెడ్డి, ఆదివాసీ జేఏసీ నాయకులు తోలెం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సింగరేణి సేవా సమితి కార్యక్రమాలు అభినందనీయం

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 1 :**



మణుగూరు ఏరియా సింగరేణి సేవా సమితి కార్యక్రమాలు ఎంతో అభినంద నీయమని సింగరేణి సంస్థ డైరెక్టర్ (పీపీ) జి.వెంకటేశ్వరరెడ్డి సతీమని సునీత అన్నారు. మణుగూరు ఏరియా పీవీ కాలనీ సీఆర్ క్లబ్ నందు బుధవారం ఇటీవల పదోన్నతిపొంది బదిలీపై వెళ్లిన జి.వెంకటేశ్వరరెడ్డి సతీమణి సునీతను ఏరియా సేవా సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏరియాలో సేవా సభ్యులు అన్ని కార్యక్రమాల్లో ముందుండటం ప్రశంసనీయం అన్నారు. నిరుపేదలకు ఆర్థిక సహాయంతోపాటు వృద్ధులకు, అనాథలకు సహయ, సహకారాలు అందించడం, గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం డి.రాంచందర్, సేవా అధ్యక్షురాలు సుమతి, ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, ఇల్లందు లేదీస్ క్లబ్ సెక్రటరీ అనిత, పర్సనల్ ఆఫీసర్ వి.రామేశ్వర్‌రావు, షాకీరా, సంధ్యారాణి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ చేయడమంటే ఎదుటివారిని హింసించడమే

### - డీఎస్పీ రెహమాన్

**సుజాతనగర్, మార్చి 1 - ప్రభాతవార్త:**
ర్యాగింగ్ చేయడం అంటే ఎదుటి వారిని హింసించి రాక్షస ఆనందం పొందడమేనని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్‌రెహమాన్ అన్నారు. మండలంలోని వేపలగడ్డలో ఉన్న అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలలో ర్యాగింగ్ చేఉయడం వల్ల ఎదురయ్యే ఇబ్బందులు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సుప్రీంకోర్టు మార్గ నిర్దేశాలకు అనుగుణంగా విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌ను పూర్తిగా నిషేదించామన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడినా వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఒక్కసారి కేసు నమోదైతే ప్రభుత్వ ఉద్యోగాలు రావడానికి అవకాశం లేదన్నారు. ఇతర దేశాలకు వెళ్లేందుకు పాస్‌పోర్టు పొందే అవకాశం ఉండదన్నారు. నేరం చేసిన వారివాళ్ల వారితోపాటు వారి కుటుంబ సభ్యులు సైతం శిక్షను అనుభవిస్తారని అన్నారు. పాల్పడిన విద్యార్థులపై యాజమాన్యాలు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు కళాశాలలో చేరేఉ సమయంలో వారి వద్ద నుంచి ర్యాగింగ్‌కు పాల్పడనని లెటర్ తీసుకోవాలని అన్నారు,. ఈ కార్యక్రమంలో సీఐ రమాకాంత్, డైరెక్టర్ నరసింహారావు, ప్రిన్సిపాల్ సీతారాం ప్రసాద్, ఎస్సై తిరుపతి, ఏవో శ్రీకాంత్, పీఆర్వో రమేష్, హెచ్:వోడీలు బాబురావు, మునీర్, రవికిరణ్, వెంకటేశ్వర్లు, కృష్ణమోహన్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.




## ఎస్‌బిఐటీ క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో 15మంది విద్యార్థుల ఎంపిక

**ఖమ్మం, మార్చి 1, ప్రభాతవార్త :**



ప్రముఖ బహుళ జాతి కంపెనీ ఏఎస్‌సి ఇంటర్నేషనల్ బెంగుళూరు క్యాంపస్ డ్రైవ్‌కు 15మంది ఎస్‌బిఐటీ విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ బుధవారం తెలిపారు. బీటెక్ సీవిల్, ఈఈఈ మెకానికల్ విభాగాలకు చెందిన విద్యార్థుల కోసం కంపెనీ కళాశాలలోడ్రైవ్ నిర్వహించి వివిధ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ డ్రైవ్‌కు 112మంది విద్యార్థులు హాజరు కాగా సీవిల్ నుండి 9మంది, ఈఈఈ నుండి ముగ్గురు, మెకానికల్ నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు వెల్లడించారు. వీరికి వార్షిక వేతనంగా రూ. 5లక్షలు లభిస్తాయని ఆయన తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా।7 జి దాత్రీ మాట్లాడుతూ.... విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా సరైన ఉద్యోగాలు పొందేందుకు యాజమాన్యం శాయశక్తుల కృషి చేస్తుందన్నారు. దీనికి విద్యార్థులు సహకరించి మెరుగైన ఉద్యోగాలు పొందాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ జి రాజ్‌కుమార్ మాట్లాడుతూ... ఉద్యోగాలు పొందిన విద్యార్థులను అభినందించారు. అనంతరం కంపెనీ సీనియర్ హెచ్‌ఆర్ మహ్మద్ హరున్‌ను యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాసరావు, ఎకాడమిక్ డైరెక్టర్స్ ఏవివి శివప్రసాద్, జి ప్రవీణ్కుమార్, డా॥ జి సుభాష్‌చందర్, డా॥ జి రవీంద్రబాబు, హెచ్‌వోడిలు డా।7 బి రవి, డా॥ టి చరణ్‌సింగ్, బి సురేష్, టీపీవోలు ఎన్ సవిత, ఎ మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించాలి -సీపీయం

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీయం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం స్వామి అద్యక్షతన జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.బీ.నర్సారెడ్డి మాట్లాడుతూ .. కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం ఈశాన్య రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన వెంటనే దేశ ప్రజలకు గ్యాస్ ధరలు పెంచి కానుక ఇచ్చాయని అన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ పేద ప్రజలపై భారాలు మోపుతున్నాయని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డీ విరుస్తున్న బిజేపీకి ప్రజలే గట్టి గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, సరియం కోటేశ్వరరావు, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పీ.సంతోష్‌కుమార్, ఎన్.లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు బి.కుసుమ, డీ.సీతాలక్ష్మి, జీవనజ్యోతి, ఎన్.నాగరాజు, జీ.లక్ష్మణ్, కోరాడ శ్రీనివాస్, శాఖ కార్యదర్శి డి.రామకృష్ణ, డీవైఎఫ్ఐ నాయకులు సతీష్, ప్రేమ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.






## ధ్వజస్వంభం మహోత్సవ వేడుకలలో పాల్గొన్న ప్రభుత్వ విఫ్ రేగా

పినపాక ప్రభాతవార్త:




మండల పరిధిలోని గోపాలరావు పేట గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆయలంలో బుధవారం ధ్వజస్వంభం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు హజరయ్యారు. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, దేవస్థాన కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే రేగా కాంతారావుకు స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్తిబాబు, గ్రామం ఉపసర్పంచ్ బుసి శ్రీనివాసరావు, మండల నాయకులు బొలిశెట్టి నరసింహరావు, కంటకం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామ చంద్ర స్వామి ధ్వజస్థంభ ప్రతిష్ట వేడుకలు

**-వేడుకలలో పాల్గొన్న సీఐ ఊర రాజగోపాల్ దంపతులు**

పినపాక ప్రభాతవార్త:




మండల పరిధిలోని గోపాలరావుపేట గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాం గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామికి వేద పండితుల మధ్యన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన బొలిశెట్టి కృష్ణ, ప్రవీణ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన 3000 మంది భక్తులకు బొలిశెట్టి కృష్ణ, ప్రవీణ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి స్థానిక ఏడూళ్ళ బయ్యారం సిఐ బూర రాజగోపాల్ దంపతులు హాజరై స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ కార్యక్రమంలో పాల్గొన్న సిఐ రాజగోపాల్ దంపతులకు దేవస్థానం కమిటీ చైర్మన్ కూనారపు సత్యనారయణ, బొలిశెట్టి కృష్ణ, ఉపసర్పంచ్ బుస్సి శ్రీనివాస్‌రావు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్, దిలీప్‌కుమార్, కన్నె రమేష్, కునారపు రాము తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పనకు వృత్తి విద్య శిక్షణ కోర్సులు

**-మణుగూరు ఏరియా జీఎం డి.రాంచందర్**



మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 1 : సింగరేణి సంస్థ యాజమన్యాం సింగరేణి మహిళలతోపాటు స్థానిక మహిళలకు ఉపాధి కల్పనకే వృత్తి విద్య శిక్షణ కోర్సుల్లో శిక్షణను ఇస్తుందని మణుగూరు ఏరియా జీఎం డి.రాంచందర్ అన్నారు. ఆయన బుధవారం పీవీ కాలనీ సీఆర్ క్లబ్ నందు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం క్యాన్సర్‌తో బాధపడుతున్న కాంట్రాక్టు కార్మికురాలు విజయకు రూ. 5వేలు ఆర్థిక సహాయాన్ని సింగరేణి సంస్థ డైరెక్టర్ జీ.వెంకటేశ్వర్లు సతీమణి సునిత చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేవా అధ్యక్షురాలు సుమతి, ఎస్వోటూ జీఎం లలిత్‌కుమార్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, లేడీస్ క్లబ్ సెక్రటరీ అనిత, పర్సనల్ ఆఫీసర్ రమేశ్వర్‌రావు, సేవా సెక్రటరీ షాకీరా, ఫ్యాకల్టీ సధ్యారాణి, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

## ఏటీప జిల్లా మహాసభను విజయవంతం చేయాలి




మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 1 : ఈ నెల 11 మణుగూరు మండల కేంద్రంలోని ఆదివాసీ భవన్ నందు నిర్వహించనున్న ఆదివాసీ టీచర్స్ అసోషియేషన్(ఏటీప) జిల్లా మహాసభకు ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బిజ్జ శ్రీనివాసరావు అన్నారు. ఆయన బుధవారం స్థానిక హనుమాన్ పంక్షన్ హాల్ నందు నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ మహా సభకు ముఖ్య అతిధులుగా పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో చీమల సత్యం, పూనెం సారయ్య, ముడిగె సమ్మయ్య, సింగా రవిబాబు, సీతారాములు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రంగారావు, సత్యనారాయణ, అచ్చయ్య, నాగుల స్వామి, నారాయణస్వామి, శ్రీకాంత్, సూర్యనారాయణ, రామకృష్ణ, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల సంస్మరణ సభ

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 1 :



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పిఎస్) ఆధ్వర్యంలో బుధవారం మణుగూరు పట్టణంలోని పినపాక నియోజకవర్గ కార్యాలయంలో మాదిగ అమర వీరుల సంస్మరణ సభ నిర్వహించారు. తొలుత షెడ్యూల్ కులాల ఏ, బీ, సీ,డీ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమర వీరుల చిత్రపటాలకు పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కో ఆర్డినేటర్ బోయిళ్ల వెంకటేశ్వర్లు, కొమ్ము హుస్సేన్, బోయిళ్ల నర్సింహారావు, కిరణ్, రమేష్, కనకయ్య, రాజలింగు, కోటేశ్వరరావు, బాబురావు, కొండయ్య, రజిత, రమణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్‌లో మౌళిక వసతులు కల్పించాలి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 1 :



అంగన్‌వాడీ సెంటర్‌లో మౌళిక వసతులు కల్పించాలని, కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్య ంలో బుధవారం మణుగూరు పట్టణం లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీస్ నందు సీడీపీవో జయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. రమణ, శ్యామల, రాణి, సావిత్రీ, సరిత, మల్లేశ్వరీ, సురంజన, యశోద, గద్దల శ్రీనివాసరావు, ప్రమీలా కుమారి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను దోచుకుంటోంది

**-గొల్కొండ కోటపై కాషాయి జెండా ఎగురవేయాలి**

**-భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి**




మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 1: రాష్ట్ర ప్రభుత్వం నీటి ప్రాజెక్టుల పేరుతో ప్రజలను దోచుకుంటోందని, మోసపూరిత విధానాలు అనుసరిస్తూ అన్ని మేమే ఇస్తున్నామని ప్రజలను మభ్యపెడుతున్నారని, రానున్న ఎన్నికల్లో గోల్కొండ మీద కాషాయి జెండా ఎగురవేయాలని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి అన్నారు. ఆమె బుధవారం మణుగూరు పట్టణంలోని శేషగిరినగర్ గ్రామంలో ప్రజాగోస భాజాపా భరోసా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదలకు అందజేస్తుందన్నారు. రాష్ట్రంలో, కేంద్ర ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న పథకాలను రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు. రానున్నది రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వమే అన్నారు. తొలుత ఆయన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పాలనతో పాటు బీజేపీ అధికారంలోకి వస్తే చేపట్టే కార్యక్రమాల గురించి వివరించారు. ప్రజలు రానున్న కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి ఇంటికి పంపడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్న భిక్షపతి, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఈసాల వెంకటేశ్వర్లు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేర్గు రవీంద్రనాథ్, పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్, మీసాల దుర్గారావు, కట్టా నారాయణమూర్తి, బీర రమేష్, వెంకన్న, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు ఏరియాలో 135 శాతం బొగ్గు ఉత్పత్తి : జీఎం




**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలో ఫిబ్రవరి నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను ఏరియాజనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు బుధవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు.ఫిబ్రవరి నెలలో నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి 2.70 లక్షల టన్నులకు గాను 3.635 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 135 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. 3.14లక్షల టన్నుల బొగ్గు రైల్వే ద్వారా 0.86 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా 1.29లక్షల టన్నుల బొగ్గు ఆర్‌సీహెచ్‌పి ద్వారా రవాణా చేశామన్నారు. మొత్తం 5.29 లక్షలలన్నుల బొగ్గు బట్వాడా చేశామని తెలిపారు. జనవరి నెలలో ఫిబ్రవరి నెలలో 86 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేశామని తెలిపారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయడం పట్ల సంబంధిత అధికారులు, ఉద్యోగులను, పర్యవేక్షకులను జీఎంప్రత్యేకంగా అభినందించారు. విలేకరుల సమావేశంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, ఎజీఎం (ఇఅండ్ఎం) జి.ప్రభాకర్‌రావు, ఏజీఎం (ఐఈడి) ఎం.గిరధరరావుడీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ మేనేజర్ సాయిస్వరూప్‌తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

**ఇల్లెందు, ప్రభాతవార్త :** అక్రమంగా తరలిస్తున్న గంజాయిని ఇల్లెందు ఎక్సైజ్ అధికారులు బుధవారం పట్టుకున్నారు. ఇల్లెందు ఎక్సైజ్ సీఐ వి.రాజశేఖర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.భద్రాచలం నుంచి వరంగల్ వలైపు గంజాయి తరలిస్తున్నట్లుగా పక్కా సమాచారంరావడంతో ఇల్లెందు-కొత్తగూడెం ప్రధాన రహదారిలోని బొజ్జాయిగూడెం సమ్మక్క-సారలమ్మ గద్దెల సమీపంలో బుధవారం వాహన తనిఖీ చేస్తుండగా, హర్యానా రిజిస్ట్రేషన్‌తో ఒక కారు రావడంతో అనుమానం వచ్చి ఆపి తనిఖీ చేయగా కారు సీటు కింద డిక్కీ 37 గంజాయి ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించారు. వీటిలో 5 కిలోలగంజాయి ప్యాకెట్లు 10, 2 కిలోల గంజాయి ప్యాకెట్లు 27 ఉన్నాయి. ఒరిస్సాలో కిలో గంజాయిని రూ.6 వేలకు కొనుగోలు చేసి హర్యానాలో కిలో రూ.20 వేలకువిక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. పట్టుకున్న గంజాయి 108 కిలోలు కాగావిలువ రూ. 20 లక్షలు ఉంటుందని అంచనా. గంజాయిని ఎవరైనా అలక్రమంగా రవాణా చేసినా, విక్రయించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిందితుడుబబ్లూకుమార్‌ని జూయడిషియల్ రిమాండ్‌కు పంపినట్లు వెల్లడించారు.సమావేశంలోఎక్సైజ్ ఎస్ఐ సమీ ఉల్లా ఖాన్, హెడ్ కానిస్టేబుల్ రవి, కానిస్టేబుల్లు పాషా, బాబు, మల్లిఖార్జున్, తలశ్యా, బాబా పాల్గొన్నారు.

# ఎస్సీరెస్పీ కెనాల్‌లో గల్లంతైన విద్యార్థి శవం లభ్యం

## -శోకసముద్రంలో తిరుమలాపురం గ్రామస్థులు



**కురవి, ,ప్రభాతవార్త:** ఎస్సారెస్పీ కెనాల్‌లో ప్రమాధవశాత్తు జారిపడి గల్లంతైన విద్యార్థి బుధవారం మొద్గులగూడెం శివారు బేగావత్ తండా సమీపాన తాళ్లసంకీస వెళ్లే బేగావత్ తండా వద్ద బాలుని మృతదేహం లభ్యమైంది. విద్యాబుద్దులు నేర్చుకొని ఇంటికి వెళ్లాల్సిన విద్యార్థి బహిర్భుకై బయటకు వెళ్లి ప్రమాధవశాత్తు కురవి శివారు ఎస్సారెస్పీ కెనాల్‌లోమంగళవారం గల్లంతైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అప్రమత్తమైన అధికార యంత్రాంగం ఎస్సారెస్పీ కెనాల్‌లో గల్లంతైన విద్యార్థి కోసం రెయింబవళ్లు శ్రమించి గత ఈతగాళ్లతో వెతికించిన చివరకు అధికారులకు నిరాశే ఎదురైంది. కురవి మండలం తిరుమలాపురం గ్రామానికి చెందిన ఉల్లేందుల మురళి ప్రమాధవశాత్తు ఎస్సారెస్పీ కెనాల్‌లో పడడంతో తిరుమలాపురం గ్రామ ప్రజలు భయాందోళనలకు గురై విద్యార్థి మృతి పట్ల గ్రామం శోకసముద్రంలో మునిగిపోయింది. తిరుమలాపురం గ్రామానికి చెందిన ఉల్లేందుల స్వరూప-రాజులకు ఇద్దరు కుమారుల సంతానం. పెద్దవాడైన మురళి కురవి హైస్కూల్ నందు 7వ తరగతి విద్యను అభ్యసిస్తున్నాడు. చిన్నవాడైన మహేష్ తిరుమలాపురం గ్రామంలో 5వ తరగతి చదువుతున్నాడు. బహిర్భూమికి వెళ్లిన మురళి ఎస్సారెస్పీ కెనాల్‌లో మంగళవారం గల్లంతై బుధవారం శవమై తేలిఆడింది. మృతదేశాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి అనంతరం కుటుంబ సభ్యులకు అందజేశారు.

-అధికారుల శ్రమ వృధా: కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో కొమురయ్య పర్యవేక్షనలో కురవి తహాశీల్దారు ఇమ్మానుయెల్, ఎంపిడివో పద్మ, పలువురు ప్రభుత్వ అధికారులు శ్రమించి ఎంతో కష్టపడినా, గత ఈతగాళ్లతో వెతికించినా ఆచూకి లభించకపోవడంతో వారు నిరాశ్రయులుగా వెనుదిరిగారు.

## నష్టం కలిగించే నూతన చట్టాన్ని రద్దుచేయాలి

**డోర్నకల్,మార్చి01,ప్రభాతవార్త:** ఐసిడిఎస్‌కు నష్టం కలిగించే నూతన విద్యాచట్టాన్ని రద్దుచేయాలని బుధవారం తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ వెల్ఫర్స్ యూనియన్ సీఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు, నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం తెచ్చిన నాలుగు లెబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని, సుప్రింకోర్టు తీర్పు ప్రకారం జీతంలో సంగం పెన్షన్ ఇవ్వాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి హెల్పర్స్‌ను నియమించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించి అంగన్‌వాడీలపై వేదింపులు, సంబందంలేని పనుల ఒత్తిడిలను ఆపాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి దాసరి మల్లేషం, అంగన్‌వాడీలు సరోజ పాల్గొన్నారు.



# ఉపసర్పంచ్‌పై సర్పంచ్ అత్యాచారయత్నం

## -కురవి పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదు

**మహబూబాబాద్ రూరల్, ,ప్రభాతవార్త:** గ్రామానికి పెద్ద దిక్కుగా ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేవిధంగా ఉండే సర్పంచే ఆకృత్యాలకు పాల్పడ్డ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి.. మహబూబాబాద్ మండలం మాధాపురం గ్రామ శివారు ఇస్లావత్ తండ గ్రామపంచాయతీ సర్పంచ్ నరేష్ అదే తండాకు చెందిన మహిళ అయిన ఉపసర్పంచ్ తన వ్యవసాయ పొలంలో పనులు చేస్తుండగా అత్యాచారయత్నానికి పాల్పడినట్లు ఉపసర్పంచ్ భర్త గత నెల 28న s పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు. దీంతోపాటు సర్పంచ్ కుటుంబ సభ్యులు కూడా ఉపసర్పంచ్ కుటుంబ సభ్యులపై పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు. బుధవారం ఉపసర్పంచ్ సర్పంచ్‌పై ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాము తెలిపారు.




## తునికాకు బోనస్‌ను వెంటనే చెల్లించాలి




**టేకులపల్లి, ప్రభాతవార్త:** తునికాకు కార్మికులకు 2016వ సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న బోనస్‌ను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ ప్రభుత్వంను డిమాండ్ చేశారు. బుధవారం వినోదరావు రవికుమార్ భవన్‌లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన,గిరిజనేతర పేదలకు రెండవ పంటగా తునికాకు సేకరణ ఉంటుందన్నారు. వారి శ్రమతో సేకరించిన తునికాకు ద్వారా అందవలసిన బోనస్ సంవత్సరాల తరబడి కార్మికులకు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. 200 కోట్ల రూపాయలు డబ్బులు విడుదల చేసిన ప్రభుత్వం వెంటనే పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తునికాకు కట్ట రేటు 2రూ.ల 5పైసల నుంచి 3రూ.లకు పెంచడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అద్యక్ష కార్యదర్శులు పూనెం స్వామి, కదుదుల వీరన్న, ఈసం నరసింహారావు, సావిత్రి పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలి



**టేకులపల్లి,ప్రభాతవార్త:** అంగన్వాడీ పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్(సీఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి జిలుకర పద్మ డిమాండ్ చేశారు. బుధవారం బోడ్ ఎక్స్‌రోడ్ నుండి తహాశీల్ధార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి ధర్నా నిర్వహిం చి, తహాశీల్ధార్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీ కేంద్రాలను నిర్వీర్యం చేయడానికి కేంద్ర బిజేపి నరేంద్రమోడీ ప్రభుత్వం కుయుక్తులు పన్నుతున్న దాని సీఐటియూ పెద్ద ఎత్తున్న ఉద్యమిస్తుం దన్నారు. 2,3 తేదీలలో డిమాండ్ల సాధన కోసం కలెక్టరేట్ వద్ద 36 గంటల మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు అబ్దుల్ నబి, రాజేశ్వరి, రాథ, సాల్కిబాయి, బుజ్జి, అరుణ, కోటమ్మ, సుశీల, సిహెచ్ రాంబాయ్, మంగమ్మ, నర్స య్య, సునిత, సుజాత, ఇందిరమ్మ, నాగమణి, టీచర్లు , మినిటీచర్లు , ఆయాలు త పాల్గొన్నారు.

## చీమలను కలసిన నంద్యాతండా గ్రామస్తులు



**టేకులపల్లి, ప్రభాతవార్త:** మండలంలోని నంద్యాతండా గ్రామంకు చెందిన పలువురు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటేశ్వర్లును బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు, పార్టీ అభివృద్ధికి కృషి చేసేందుకు సిద్దంగా ఉన్నట్లు భూక్య లాల్య, భూక్య బాసు, బదావత్ బిచ్చు, భూక్య రామ, బోడ రావుజ్యా, బదావత్ మోతిలాల్, బదావత్ బిచ్చు, భూక్య అనిల్, బదావత్ పంతులు తెలిపారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయులుగా గుర్తించాలి

*దమ్మపేట రూరల్ ప్రభాతవార్త :*

అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను తీర్చాలని, మార్చి 1 నుండి 3 వరకు మూడు రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో మండలంలోని అంగన్ వాడీ ఉపాధ్యాయులు, హెల్పర్స్, మినీ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని బుధవారం రహదారిపై నిరసన ర్యాలీ జరిపారు. స్థానిక జీడిగింజల గోడౌన్‌సెంటర్ నుండి మందలపల్లి లోని ఐసిడియస్ ప్రాజెక్టు కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ టీచర్స్ బాద్యులు శాంతికుమారి మాట్లాడారు. వేతన చట్టం ప్రకారం నెలకు 26 వేల రూపాయలను అందించాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులుగా గుర్తించి హెచ్‌ఆర్సీ, పిఆర్సీ లను అమలుచేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన జీతభత్యాలను



కూడా ఈ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయి బిల్లులను చెల్లించి, ఎప్పటికప్పుడు మెనూలకు సంబందించిన బిల్లును అందించాలని కోరారు. ఉపాధ్యాయులకు, మినీ ఉపాద్యాయులకు కళ్యాణ లక్ష్మీ, ఆరోగ్యశ్రీ వంటి ప్రభుత్వ సంక్షేమపథకాలను అమలు జరపాలని కోరారు. 20 సమస్యలతో కూడిన డిమాండ్ల పత్రాన్ని ప్రాజెక్టు అధికారికి అందించామని, మార్చి 1నుండి 3 వతేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని అంగన్‌వాడీ కేంద్రాలను మూసి ఉంచుతామన్నారు. సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మెవిరమించేదేలేదన్నారు. సిఐటియు అనుబంధ సంఘాలుగా గుర్తింపు ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేవరకు పోరాడుతామని, మద్దతుగా మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు దొడ్డా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. కార్యక్రమంలో విజయలక్ష్మీ, కృష్ణవేణి, గాజుబోయిన పద్మ, గోళ్ళ సీతారావమ్మ, హేమ, మంగాదేవి, బోగిం రమణ, జీనత్‌నిసాబేగమ్ తదితరులు ఉన్నారు.




## రంగువారిగూడెంలో ప్రతిష్ఠా వేడుకలు



*దమ్మపేట, మార్చి 1 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని రంగువారిగూడెం గ్రామంలో బుధవారం శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో ప్రతిష్ఠా వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. ఆలయ ప్రాంగణంలో స్వామివార్ల విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు, ధ్వజస్తంభ, బొడ్డురాయి ప్రతిష్ఠ వేడుకలు వేదమంత్రాల నడుమ భక్తజన



సందోహం మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, దారా యుగంధర్, యార్లగడ్డ బాబు పాల్గొన్నారు.

# పాలకులు ప్రజావ్యతిరేక విధానాలు విడనాడాలి

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని అంగన్‌వాడీ కార్యకర్తలు సమస్యలపై సమ్మె చేస్తున్నారని రైతు సంఘ రాష్ట్ర కమిటి సభ్యులు కె పుల్లయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో వద్ద జరిగిన సభలో వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులకు పేర్లు మార్చినంత మాత్రాన వారి సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. వారికి రావలసిన సౌకర్యాలు ఇవ్వకపోగా పనిభారం విపరీతంగా






పెంచారని అన్నారు. అంగన్‌వాడీ టీచర్‌లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, సుప్రింకోర్టు తీర్పుప్రకారం అంగన్‌వాడీలకు గ్రాట్యూటి సౌకర్యం కల్పించాలని, మినీ సెంటర్‌లకు షరతులు లేకుండా మెయిన్ సెంటర్ వలే గుర్తించాలని, వేసవి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాధ, ఉష, సుందరి, లక్ష్మి, రాజేశ్వరి, తులసి, కృష్ణవేణి, నాగమణి, నాయకులు చరంజీవి, నర్సింహా, గంగరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో పెండింగ్ పనులు పూర్తి చేయాలి

*కోదాడ రూరల్, మార్చి 1 ప్రభాతవార్త*

నియోజకవర్గంలో పెండింగ్ పనులు అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. నీటి సరఫరాలో ఇరిగేషన్ అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. గ్రామాల్లో వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలన్నారు. పంచాయితీరాజ్, ఆర్‌అండ్‌బి పెండింగ్ రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కరెంట్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఆయా శాఖల్లో పెండింగ్‌లో ఉన్న పనులకు కలెక్టర్




నిధులు మంజూరు చేశారు. వాటిని పూర్తి చేయాలని సూచించారు. రెవిన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్న అర్జీలు పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో గ్రామాల్లో సీసీ రోడ్లకు మంజూరు కావడం జరిగిందన్నారకు. ప్రతి గ్రామానికి లక్షల నిధులు మంజూరై గ్రామాల్లో పనులు జరుగుతున్నాయన్నారు. గ్రామాలకు గ్రామపంచాయితీ భవనాలకు నిధులు మంజూరు చేశామన్నారు. పనులు ప్రారంభించాలని ఆయన అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో బిటి రోడ్లకు రూ. 25 కోట్లు మంజూరయ్యాయని గుర్తు చేశారు. రోడ్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లను మార్చి నెల చివరి నాటికి పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ హేమంత్ పటేల్, ఆర్డీవో కిషోర్‌కుమార్, ఎంపీపీలు చింతా కవితారెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు, బిందు నరేందర్‌రెడ్డి, యాతాకుల జ్యోతి మధుబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## మల్కారంలో కంటి వెలుగు ప్రారంభం



*దమ్మపేట, మార్చి 1 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మల్కారం గ్రామంలో బుధవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగ పడేలా ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకొని కంటి సమస్యలు నివారించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రూప్‌సింగ్, బుద్దే కోటేశ్వరావు, వైద్యాధికారిని డాక్టర్ శృతి, సూపర్‌వైజర్ రామారావు, కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

*కోదాడ రూరల్, మార్చి 1 ప్రభాతవార్త*

పేదలందరికీ ఇళ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో లక్ష్మీపురం కాలనీ, శ్రీరంగాపురం, గుడిబండ కాలనీలో గల ప్రభుత్వ స్థలాలను 15 మంది లబ్దిదారులకు జిల్లా కలెక్టర్ వెంకట్రావ్‌తో కలిసి ఆయన పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు ఉన్న పేదలకు ప్రభుత్వం ఇల్లు కట్టుకోవడానికి రూ. 3 లక్షలు ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. గుడిసెలు లేని తెలంగాణగా చూడడమే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమన్నారు. ప్రభుత్వ స్థలాలు ఎక్కడ ఉన్నా గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పేదలందరికీ పట్టాలు అందజేస్తామన్నారు. పేదల ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తామన్నారు. ప్రజల కోసం ప్రజల మధ్య ఉంటూ ప్రజల ప్రతి సమస్యను ముందుండి



పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, ఆర్డీవో కిషోర్‌కుమార్, ఎంపిపిలు చింతా కవితారెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు, బిందు నరేందర్‌రెడ్డి, యాతాకుల జ్యోతి మధుబాబు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 4న లక్ష్మినారాయణ కళ్యాణం

*దమ్మపేట, మార్చి 1 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని సుధపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో ఈనెల 4వ తేదీన శ్రీ లక్ష్మినారాయణ కల్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ ఓ ప్రకటనలో పేర్కొంది. కల్యాణ మహోత్సవం, కుంకుమ పూజలు జరుగుతాయని పాల్గొనదలచిన వారు ఆలయంలో సంప్రదించాలని తెలిపారు.

# రూ. 6 లక్షల రికవరీకి ఆదేశాలు

-బినామీ పేర్లతో నిదుల వినియోగం-పనిచేయకుండానే పేమెంట్లు

-వర్షాకాలంలో నీళ్లు పోసినట్లు బిల్లులు -రెండు సంవత్సరాలు గడిచినా అడ్వాన్స్ అమౌంట్లతో ప్రారంభం కాని పనులు



కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 1

సింగరేణి మండలంలో జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబందించి సరైన ఆధారాలు లేకపోవడంతోపాటు రికార్డులలో చూపనందున రూ. 6లక్షలకు పైగా రికవరీకి అధికారులు ఆదేశాలు జారీ చేసారు. కారేపల్లి ఎంపిడివో కార్యాలయం బుదవారం ఎంపిడివో చంద్రశేఖర్ అధ్యక్షతన సామాజిక తనిఖి ప్రజావేదిక నిర్వహించారు మండలంలో 30 పంచాయతీలలో జరిగిన పనులకు సంబందించి నివేదికలను ఎస్ఆర్పి అందజేసారు. పలు పంచాయతీలలలో కాంపా ండ్ షెడ్లకు సంబందించి అడ్వాన్స్ పేమెంట్లు లక్షా యాభైవేల చొప్పున పేమెంట్లు జరిగినా రెండు సంవత్సరాలు గడిచినా పనులు చేయకపోవడం విస్మయం కలిగిస్తుంది. పలు గ్రామాలలో బినామీ పేర్లతో నిదులు దుర్వినియోగం అయినట్లుగా గుర్తించారు. వంద రోజులు పూర్తి అయిన వారికి వేతనాలు రాలేకపోవడాన్ని గమనించారు.

## ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

వైరా, మార్చి01,ప్రభాతవార్త:

తెలంగాణలో అంధత్వానికి గురైన అన్ని ప్రాంత ప్రజలకు వారు ఎక్కడ నివసిస్తున్న ఏమి చేస్తున్నా ఏ కంటి సమస్య ఉన్న వారైనా నివారణ మార్గాలను అత్యున్నత నాణ్యత కలిగిన వైద్యం ఖర్చు లేకుండా అందుబాటులోకి తేవడమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యం అని 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా సరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని ఆమె తెలిపారు. సాయిబాబా మందిరం దగ్గర ఉన్న కంటి వైద్యశిబిరంను బుధవారం ఆమె పరిశీలించారు. ఎంతమందికి పరీక్షలు నిర్వహించారు అని కంటి వైద్యనిపుణులు ఆప్తాల్మిక్ పెద్దప్రోలు మాధవిని అడిగి తెలుసుకున్నారు. 16వ తారీఖు నుండి మార్చి1 వరకు 5,6 వార్డుల నందు 1150 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించామని, 240 మందికి ఉచితంగా కంటి అద్దాలు అందించామని, 226మందికి ఆర్డర్ పెట్టామని మాధురి తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ టి.ఉదయలక్ష్మి, షేక్ హరిబాబు, డేటా ఎంట్రీ ఆఫీసర్ షేక్ ఇర్షాద్, ఏఎన్ఎం శ్రీలత, ఆర్పి నాగమణి, ఆశా వర్కర్లు హైమావతి, మహేశ్వరి, ప్రమీల రాణి, దీప, రేణుక, అటెండర్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## అగ్రిగోల్డ్ బాధితుల ధర్నాను జయప్రదం చేయండి

వైరా, మార్చి01,ప్రభాతవార్త:



అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరుతూ తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద రేపు మార్చి3న ఉదయం 10 గంటలకు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత కోరారు. బుధవారం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అగ్రిగోల్డ్ సంస్థలకు చెందిన ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని రాష్ట్రంలో ఉన్న అగ్రిగోల్డ్ బాధితులు అందరికీ డబ్బులు చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, రేపు జరిగే అగ్రిగోల్డ్ బాధితుల ధర్నాలో అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు పాల్గొంటారని తెలిపారు. కావున అగ్రిగోల్డ్ కస్టమర్లు, ఏజెంట్లు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అంధత్వం నివారించడానికే కంటి వెలుగు

పెన్‌పహాడ్, మార్చి 1, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అందత్వాన్ని నివారించడానికి కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం కంటి చూపుతో బాధపడుతున్న వారికి వారి కల్లలో వెలుగులు నింపడానికి కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కంటి వెలుగును గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు దొంగరి యుగేందర్, గ్రామశాఖక అద్యక్షులు కీర్తి వెంకట్‌రావు, డాక్టర్ శ్రీలేఖ, నాయకులు గుర్రం అమృతరెడ్డి, బీజీగా గోపి, గోపిరెడ్డి, అధికారులు ఏపీఓ రవి, పంచాయితీ కార్యదర్శి సంజయ్, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైరా బస్టాండ్‌లో ఉచిత అల్పాహారం



వైరా, మార్చి01,ప్రభాతవార్త:

వైరా లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో నిత్య ఉచిత అల్పాహారం 33వ రోజున ధాతలు నూకల ప్రసాదరావు, అన్నపూర్ణ నూకల అజయ్, షైను దంపతులు వైరా బస్టాండ్‌లో 200 మంది ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో నిత్య ఉచిత అల్పాహార కార్యక్రమంలో కన్వీనర్ నంబూరి మధుసూదన్‌రావు, అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, నూకల శ్రీనివాసరావు, చింతనిప్పు వెంకటయ్య, అబ్బూరి రమేష్, చింతలపూడి వెంకటేశ్వరరావు, రాయల కృష్ణారావు, ఉడత శ్రీనివాసరావు, దార్న రాజా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే

తుంగతుర్తి, మార్చి 1, ప్రభాతవార్త:

గ్రామాల అభివృద్ధి కొరకు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కిషోర్‌కుమార్ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొత్తగూడ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామపంచాయితీకి మంజూరు అయిన 10 లక్షల సీసీ రోడ్లను శంకుస్థాపన చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రబుత్వం చేపట్టిన పల్లె ప్రగతితో గ్రామాల స్వరూపం పూర్తిగా మారిపోయిందని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా శాసనసభ్యులు కిషోర్‌కుమార్ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, సర్పంచ్ నకిరేకంటి విజయ్, జిల్లా రైతుబంధు సమితి మెంబర్ నల్లు రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ నరేష్, వార్డు కోప్షన్ మెంబర్లు నిరంజన్‌రెడ్డి, సింహాద్రి, యాదయ్య, బీఆర్ఎస్ నాయకులు లింగయ్య పాల్గొన్నారు.




## డ్రా ద్వారానే లబ్దిదారుల ఎంపిక: గౌసుద్దీన్

కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 1



సింగరణి మండలంలో మైనార్టిలకు సంబందించి ఒక యూనిట్ లబ్దిదారుల ఎంపికను డ్రా ద్వారా నిర్ణయిస్తారని మండల జమా మసీదు అధ్యక్షులు ఎస్‌కె గౌసుద్దీన్ తెలిపారు. కారేపల్లిలో బుధవారం ఆయన మాట్లాడుతూ సింగరేణి మండలంలో మైనార్టీలకు సంబందించి ఒక యూనిట్ కోసం 41 పంచాయతీల ద్వారా 318 దరఖాస్తులు వచ్చాయన్నారు. అందులో 33 మంది అర్హత కలిగినట్టుగా గుర్తించినట్లు చెప్పారు. అయితే ఒకే యూనిట్ ఉండటం వల్ల లబ్దిదారునికి సంబందించి డ్రా ద్వారా ఒకరిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. యూనిట్ విలువ లక్ష రూపాయలు ఉంటుందని అందులో 80వేలు మాఫీ కాగా 20వేలు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. నిరుపేద మైనార్టీ కుటుంబాలకు ఆర్థికంగా ప్రయోజనం జరిగేందుకు వీలుగా మరికొంత మంది లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. మైనార్టీ సోదరులంతా ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## పాఠశాలల్లో స్టడీ మెటీరియల్ అందజేత



కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 1

సింగరేణి మండల పరిదిలోని మాణిక్యారం , కోమట్లగూడెం, విశ్వనాధపల్లి, పేరుపల్లి, కారేపల్లి, గేటు కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో బుధవారం పదో తరగతి చదువుతున్న విద్యార్దులకు కారేపల్లి ఎస్ఐ పి రామారావు స్టడీ మెటీరియల్‌ను అందజేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కస్తూరి ఫౌండేషన్ సహకారంతో పదవ తరగతి విద్యార్దులకు స్టడీమెటీరియల్‌ను అందజేస్తున్నట్లు చెప్పారు. విద్యార్దులు పరీక్షల సమయంలో కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ప్రభుత్వం పాఠశాలలకు మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమాలలో ముత్యాల సత్యనారాయణ, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, ఎంపిటిసి శివరాత్రి పార్వతి అచ్చయ్య, సర్పంచ్‌లు భూక్యా రంగారావు, భూక్యా కల్పన, హలావత్ ఇందిరాజ్యోతి, బెజ్జా రాము, అజ్మీర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పిఆర్‌సి అమలు చేయాలి



వైరా, మార్చి01,ప్రభాతవార్త:

వైరాలో విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు పిఆర్‌సి అమలు చేయాలని ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల పిఆర్‌సి అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఉద్యోగ సంఘం నాయకులు విమర్శించారు. ఎన్నో సంవత్సరాల కాలంగా విద్యుత్ ఉద్యోగులకు పిఆర్‌సి అమలు జరగడం లేదని, ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన పిఆర్‌సి వేతనాలు నేటికి అమలు జరగడం లేదని విమర్శించారు. విద్యుత్‌ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తెలుగు దేశం ప్రారంభం



సత్తుపల్లి, మార్చి 1,(ప్రభాతవార్త):

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, తెలుగుదేశంపార్టీ తెలంగాణ రాష్ట్ర కానాసాని జ్ఞానేశ్వర్‌లు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి రూరల్ రామానగరం గ్రామంలో బుధవారం పార్టీ మండల కన్వీనర్‌లు బొంతు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ' ఇంటింటికి తెలుగుదేశం ... గడపగడపకు తెలుగుదేశం' కార్యక్రమాన్ని చేపట్టి ఉమ్మడి తెలుగుదేశం హయాంలో చేసినటువంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలైనటువంటి కిలో బియ్యం రూ.2, ఆస్తి హక్కుల్లో ఆడపడుచులకు సగ భాగం, మహిళలకు చట్ట సభలలో రిజర్వేషన్లు, సబ్బండ వెనుకబడిన వర్గాలకు అధిక ప్రాధాన్యత మరెన్నో తదితర అంశాలను గడపగడపకు వివరిస్తూ పార్టీ సభ్యత్వం లు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులుబండారు చిన్నబాబు, కోట సత్యనారాయణల బొందల లక్ష్మణ్, ముప్పడి శ్యామ్ సుధాకర్, పాకలపాటి సీతారాములు, మున్నేటి నాగార్జున్, యలమర్తి రాజా, రాజులపాటి రాజేష్,, దండు శివ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలి

సత్తుపల్లి, మార్చి 1,(ప్రభాతవార్త):

కేంద్ర ప్రభుత్వం మరో సారి వంట గ్యాస్ పై ధర పెంచడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఈ నెల 3వ తేదీన మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కేంద్రాలపై ఆర్థిక భారం మోపుతూ తాజాగా వంట గ్యాస్‌పై రూ. 50, వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్‌పై రూ. 350 పెంచడంపై ఎమ్మెల్యే సండ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం ప్రభుత్వం తరచూ వంట గ్యాస్‌పై ధరలు పెంచడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు అనేక కష్టాలు అనుభవిస్తున్నారని, ఇలా ఇష్టారాజ్యంగా గ్యాస్‌ధరలు పెంచడం వల్ల ప్రజలు గ్యాస్ సిలిండర్‌లను విడిచి కట్టెల పొయ్యిలను ఎంచుకునే పరిస్థితిలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఒక వైపు ఉజ్వల స్కీమ్‌తో మాయ మాటలు చె ప్పిన బీజేపీ ప్రభుత్వం మరో వైపు వంట గ్యాస్ ధరలు పెంచుతుందని, పెరిగిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 3న సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే సండ్ర పిలుపునిచ్చారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్, టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్ తదితర కౌన్సిలర్‌లు ప్రకటన విడుదలచేసిన వారిలో ఉన్నారు.

## బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం ప్రారంభం



కల్లూరు, మార్చి 01, (ప్రభాతవార్త)

కల్లూరు బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కల్లూరు ఎస్సై రఘు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణీకులు, పాదచారులు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెరుగుతున్న ఎండల దృష్ట్యా చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అని ఆయన కొనియాడారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



కల్లూరు, మార్చి 01, (ప్రభాతవార్త)

మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో సర్పంచ్ యశోద సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి, రోడ్డును త్వరితగతిన నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు



కల్లూరు, మార్చి 01, (ప్రభాతవార్త)

కల్లూరు ప్రతిభా డిగ్రీ కళాశాల నందు కల్లూరు ఎస్సై రఘు ఆధ్వర్యంలో సిబ్బందితో బుధవారం యాంటీ ర్యాగింగ్ విషయం మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు తగు జాగ్రత్తలు పాటించాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిభా విద్యాసంస్థల ఛైర్మన్, విద్యావేత్త లక్కినేని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## చలివేంద్రాలను ప్రారంభించిన ఆర్టీసి డిపో మేనేజర్



పెనుబల్లి, మార్చి 01, (ప్రభాతవార్త)

మండల పరిధిలోని వియం. బంజర్ బస్టాండ్‌లో వంగా సీతారామయ్య జ్ఞాపకార్థం, మిట్టపల్లి వెంకట రామారావు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాలను బుధవారం ఆర్టీసి డిఎం రాజ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి డిపో అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ, దాతలు వంగా చంద్రశేఖర్, మిట్టపల్లి నరేంద్రకుమార్, వంగా ఉదయ్‌కుమార్, కంట్రోలర్ నరసింహారావు, కండక్టర్ సూర్యప్రకాశరావు, అనుమెలు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల సొసైటీ సభ్యులకు తెలియకుండానే గొర్రెల సహకార సంఘ ఎన్నికల నిర్వహణ

పెనుబల్లి, మార్చి 01, (ప్రభాతవార్త)

పెనుబల్లి మండలంలో గొర్రెల సహకార సంఘం ఎన్నికలు నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నాయని తెలంగాణ గొర్రెల, మేకల రాష్ట్ర కమిటీ సభ్యులు మామిళ్ళ వెంకటేశ్వర్లు అన్నారు. గ్రామస్థాయిలో జరగాల్సిన ఎన్నికలు విధి విధానాలు తెలపకుండా గ్రామంలో ఉన్నటువంటి సొసైటి సభ్యులకు తెలియకుండానే గుట్టుచప్పుడు కాకుండా నామినేషన్ల ప్రక్రియ జరుగుతుంది. గ్రామస్థాయిలో డప్పు చాటింపు వేసి ప్రతి సభ్యుడిని పిలిచి ఎలక్షన్ కమీషన్‌గా వచ్చినటువంటి వారు నామినేషన్ ఏ విధంగా వేయాలి గొర్రెల సొసైటి విధి విధానాలు తెలియజేసి నామినేషన్ వేయించాలి కానీ సర్పంచ్‌కి చెప్పినామూ మాకు ఎలాంటి సంబంధం లేదు అని ఎలక్షన్ కమీషన్ వారు బాధ్యతారహితంగా సమాధానం చెబుతున్నారు. వారిపైన తగు చర్యలు తీసుకుని ప్రభుత్వం నిర్వహించే ఈ గొర్రెల సహకార సంఘం ఎన్నికలను సక్రమంగా నిర్వహించాలని ప్రతి సభ్యుడికి కూడా ఈ సంఘం యొక్క విధి విధానాలను వివరించి ఎలక్షన్ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కావున వారిపై పశువైద్య శాల డాక్టర్లు, జేడీ, కలెక్టర్ వారిపై తగు చర్యలు తీసుకుని ఇకనైనా ఇలాంటి తప్పులు జరగకుండా సహకార ఎన్నికలు సక్రమంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే సండ్ర చిత్రపటానికి పాలాభిషేకం



తల్లాడ, మార్చి 01, (ప్రభాతవార్త)

మండల పరిధిలోని పాత పినపాక గ్రామంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహకారంతో బిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 25 లక్షలు మంజూరు చేసిన సందర్భంగా రజక సోదరుల ఆధ్వర్యంలో బుధవారం మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు తాళ్ళూరి నరసింహా, సొసైటీ డైరెక్టర్ కాంపాటి జమలయ్య, బిసి సెల్ నూతనపాటి రమేష్, తాళ్ళూరి కృష్ణ, గోపయ్య, సీతారాములు, తిరుపతయ్య, రాఘవేంద్ర, తాళ్ళూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో సాయి స్ఫూర్తి విద్యార్థుల ప్రతిభ

## సౌత్ జోన్ వాలీబాల్ పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక

సత్తుపల్లి, మార్చి 1,(ప్రభాతవార్త):

గత నెల 5,6 తేదీలలో కోదాడ అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో మండల పరిధిలోని గంగారం సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల పాలిటెక్నికల్ విభాగం విద్యార్థులు అ త్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించి సాయి స్ఫూర్తి కళాశాల ఖ్యాతిని మరో సారి పెంచారు. ఈ వాలీబాల్ టీమ్ 12 మందిలో ముగ్గురు విద్యార్థులు ముగ్గురు విద్యార్థులు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ విద్యార్థులు కావడం విశేషం. ఈనెల 11, 12 తేదీలలో సౌత్ జోన్ వాలీబాల్ పోటీలు వివిఎస్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో జరగనున్న నేపథ్యంలో కళాశాల నుంచి జి. రామకృష్ణ తృతీయ సంవత్సరం డి. మెకానికల్, కె. ఆదర్శ్ ప్రథమ సంవత్సరం,



డిసిఎస్ఇ, ఎన్ రవి తేజ ప్రథమ సంవత్సరం డి ఇఇఇ లలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ రఘుపతి రెడ్డి పత్రికలకు తెలిపారు. ఎంపికైన ఈ ముగ్గురు విద్యార్థులకు మార్చి 2వ తేదీ నుంచి 10వ తేదీ వరకు వాలీబాల్ కోచింగ్‌కు హైదరాబాద్ రామాంతపూర్‌లోని పాలిటెక్నిక్ కళాశాలలో శిక్షణ పొందనున్నారని ఫిజికల్ డైరెక్టర్ రఘు తెలిపారు. ఈ కళాశాల నుంచి పాలిటెక్నిక్ విభాగం విద్యార్థులు మాత్రమే ఎక్కువ విజయాలు సాధించి జిల్లాకు ప్రతిష్టలు తీసుకొచ్చారని

తెలంగాణ రాష్ట్రం తరపున సౌత్ జోన్ వాలీబాల్ టీమ్‌లో పాల్గొని మంచి విజయాలు సాధించాలని కళాశాల ప్రిన్సిపల్ డా. ఊటుకూరి శేషారత్నకుమారి ఆశాభావం వ్యక్తం చేశారు. వాలీబాల్ క్రీడలలో విజయం సాధించిన విద్యార్థులను అభినందిస్తూ క్రీడలతో పాటు దేశ భక్తిని కూడా పెంపొందించుకోవాలని సౌత్ జోన్ పోటీలకు ఎంపికైన ముగ్గురు విద్యార్థులు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ డా. చెన్నుపాటి విజయ్‌కుమార్‌లు అభినందించారు. డిప్లొమో డీన్ రాంబాబు, డిపార్ట్‌మెంట్ హెచ్ఓఎస్‌లు విద్యార్థులను అభినందించిన వారిలో ఉన్నారు.

# ఘనంగా శ్రీ సీతారామ విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం

తిరుమలాయపాలెం, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని తిరుమలాయపాలెం గ్రామంలో శ్రీ సీతారామ విగ్రహ ధ్వజస్తంభం బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవాన్ని ఆలయ నిర్మాణ కమిటీ వారు



బుధవారం ఘనంగా నిర్వహించారు. నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ దేవస్థాన నిర్మాణానికి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి రూ. 10లోలు విరాళం అందించగా కిమ్స్ హాస్పిటలన డైరెక్టర్ మండల రైతు బంధు కన్వీనర్ చావా శివరామకృష్ణ సుమారు రూ. 15లక్షలకు గుడి నిర్మాణానికి అందించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సతీమణి విజయమ్మ,



ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు, చావా శివరామక్రిష్ణ దంపతులు టీడీపీ జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్, ప్రముఖ న్యాయవాదులు బ్రహ్మయ్యచౌదరి, కొండబాల కళాధర్‌లు పాల్గొని దేవత విగ్రహాలకు పూజలు నిర్వహించారు. గ్రామంలో సీతారామ గుడి నిర్మాణం చేపట్టి కొన్ని అవుతున్న గుడి నిర్మాణం పూర్తి కాకపోవడంతో పెద్దల సహకారంతో గుడి నిర్మాణం పూర్తి కాకపోవటంతో పెద్దల సహకారంతో గుడి నిర్మాణం చేపట్టి ఘనంగా వేదమంత్రాలమధ్య విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. గ్రామస్తులంతా విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్నారు. సుమారు 5రోజుల నుండి గ్రామంలో ఉత్సవాలు నిర్వహిస్తూ వేద పండితులతో దేవత విగ్రహాలకు పూజలు నిర్వహించి విగ్రహాలను ప్రతిష్టించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ నిర్మాణ కమిటీ వారు ఎంతో ఘనంగా నిర్వహజించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు,



ఎంపీటీసీ గొళ్ళ రేణుక, లింగయ్య, కొండబాల బాబురావు, కొమ్ము శ్రీను, కొలిచలం స్వామి, బొడుపల్లి ప్రసాద్, మద్దినేని మధు, తాటికొండ కిరణ్, కేతినేని కిరణ్, ఆలస్యం వెంకటేశ్వర్లు, మద్దినేని కృష్ణ, యడ్లపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## వివాహ నిశ్చితార్థ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కందాళ



నేలకొండపల్లి, మార్చి 1 (ప్రభాతవార్త): గువ్వలగూడెం గ్రామంకు చెందిన రాయల వెంకటేశ్వరరావు కుమారుడి వివాహ నిశ్చితార్థ వేడుకలకు బుధవారం పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే, ఇటీవల గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠించిన ముత్యాలమ్మతల్లి దేవాలయంను ఆయన సందర్శించి పూజలు చేసారు. ముత్యాలమ్మతల్లి దేవాలయం నిర్మాణం కోసం రూ.2లక్షలు విరాళంగా అందచేసిన పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, నేలకొండపల్లి గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, వాజిద్, అనగాని నర్సింహారావు పాల్గొన్నారు.

## వన్‌టౌన్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన విజయ

కొత్తగూడెం క్రైం, మార్చి 1 - ప్రభాతవార్త: కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా గుంజ విజయ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవలే జరిగిన బదిలీల్లో భాగంగా అన్నపురెడ్డిపల్లి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై విజయ కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఖమ్మంకు చెందిన విజయ తాను బీఎస్సీ బీఈడీ చదివి 2020లో జరిగిన పోటీ పరీక్షలను రాసినట్లు, నియామకాల్లో తనకు ఎస్సైగా ఉద్యోగం వచ్చిందని, అన్నపురెడ్డిపల్లిలో విధులు నిర్వహిస్తూ ఇక్కడికి వచ్చానని చెప్పారు. శాంతిభద్రతల విషయంలో ప్రజలకు అండగా ఉంటానని అన్నారు.



## క్లీనర్ చేతిలో స్టీరింగ్... తృటిలో తప్పిన పెను ప్రమాదం

### - షాపుల్లోకి దూసుకెళ్లిన ఇసుక టిప్పర్ లారీ





లక్ష్మీదేవిపల్లి, మార్చి 1 - ప్రభాతవార్త: డ్రైవింగ్ చేయాల్సిన అనుభవం ఉన్న డ్రైవర్ పక్కనుండి తన పక్కన ఉన్న క్లీనర్‌కు స్టీరింగ్ ఇచ్చేశాడు. ఇంకేం కాదు... నేను చెప్తానులే... నువ్ డ్రైవ్ చేయమని అన్నారో ఏమో కానీ రోడ్డుపై వెళ్లాల్సిన ఇసుక టిప్పర్ లారీ షాపుల్లోకి దూసుకెళ్లింది. మండలంలోని లక్ష్మీదేవిపల్లి చాతకొండ



క్రాస్‌రోడ్డు వద్ద ఇసుక లారీ బ్రేకులు ఫెయిల్ కావడంతో రోడ్డు పక్కన ఉన్న షాపుల్లోకి దూసుకెళ్లింది. జ్యూస్ బండి, గప్‌చుప్ బండ్లు ధ్వంసమయ్యాయి. అదే సమయంలో రెండు బైక్‌లు, ఒక కారు ఆ ప్రమాదం నుంచి తప్పించుకోవడంతో పాటు ఇద్దరు వ్యక్తులు కూడా ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఈ సంఘటనతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. వివరాలు నమోదు చేసుకున్నారు.

## నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోండి



నేలకొండపల్లి, మార్చి 1 (ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందచేస్తున్న నట్టల నివారణ మందులను గొర్రెల, మేకల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్ వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని పశువైద్యశాల నందు గొర్రెలు, మేకలకు నట్టల మందు కార్యక్రమాన్ని స్థానిక గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు నట్టల మందును త్రాగించడం వలన వాటిలో ఎదుగుదల ఉంటుందని, మరణాలు తగ్గుతాయని, పునరుత్పత్తి సామర్ధ్యం పెరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యశాఖ వైద్యాధికారి డాక్టర్ టి.సంజయరెడ్డి, గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం అధ్యక్షుడు, రాజగోపాలస్వామి దేవాలయం చైర్మన్ కూరాకుల నాగేశ్వరరావు, స్థానిక యాదవ సంఘం అధ్యక్షుడు మెట్టెల నాగేశ్వరరావు, గొర్రెలు, మేకల పెంపకందారులు బారు మల్లయ్య, మల్లెబోయిన సత్యనారాయణ, కూరాకుల వెంకన్న, పండు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికార యాత్రలో యెర్రా కామేష్



కొత్తగూడెం, మార్చి 1 - ప్రభాతవార్త: జనాభాలో 85 శాతానికి పైగా ఉన్న బహుజనులకు రాజ్యాధికారం సిద్ధించాలనే లక్ష్యంతో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రారంభించిన బహుజన రాజ్యాధికార యాత్ర 192వ జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో జరుగుతున్న యాత్రలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ పాల్గొన్నారు. బహుజనులకు రాజ్యాధికారం కోసం బహుజనులకు పాలకులను చేసేందుకు గత ఏడాది మార్చి 6న ప్రారంభించిన యాత్రకు ఎక్కడికి వెళ్లినా మంచి స్పందన వస్తోందని, ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, త్వరలో కొత్తగూడెం నియోజకవర్గంలో బహుజన రాజ్యాధికార యాత్ర ప్రారంభించనున్నట్లు తెలిపారు. 192వ రోజుగా నిర్విరామంగా యాత్ర కొనసాగిస్తున్నందుకు ప్రవీణ్‌కుమార్ శాలువ, బొకేతో



సత్కరించారు. ఈయాత్రలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందికంటి విజయ్‌కుమార్, స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు హరిబాబు, బీఎస్పీ జిల్లా నాయకులు నల్లగట్ల రఘు, తుమ్మ వంశీలు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



లక్ష్మీదేవిపల్లి, మార్చి 1 - ప్రభాతవార్త: బీఆర్ఎస్ నాయకుడు తూము చౌదరి జన్మదిన వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎస్‌బిఐ బ్యాంకు పక్క వీధిలో సంజయ్‌నగర్ గ్రామంలో కేక్ కట్ చేశారు. పొంగులేటి శ్రీనన్న అభిమానులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, స్థానికులు సుమారు 300 మందికి ఈ సందర్భంగా అన్నదానం చేశారు.

## మైనర్ బాలికపై అత్యాచారయత్నం

లక్ష్మీదేవిపల్లి, మార్చి 1 - ప్రభాతవార్త: ఎనిమిదేళ్ల మైనర్ బాలికపై పదహారేళ్ల మైనర్ బాలుడు అత్యాచార యత్నానికి పాల్పడిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... మండలంలోని ఓ పంచాయతీకి చెందిన ఎనిమిదేళ్ల మైనర్ బాలికకు చాక్లెట్లు కొనిస్తానని చెప్పి మైనర్ బాలుడు బైక్‌పై ఎక్కించుకొని ఊరి పక్కన ఉన్న పొలాల్లో తీసుకెళ్లాడు. అక్కడ అత్యాచార యత్నం చేయగా సదరు బాలిక గట్టిగా కేకలు వేసింది. దీంతో స్థానికులు అక్కడికి చేరుకొని మైనర్ బాలుడికి దేహశుద్ది చేసి పోలీసులకు అప్పగించారు. బాలిక తండ్రి లక్ష్మీదేవిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : విప్ రేగా

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. బుధవారం మండలంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో సుమారు రూ.77.14లక్షలతో నిర్మించిన మొరంపల్లి బంజర్ గ్రామంలో గోదాము, మండల కేంద్రంలోని రైతు శిక్షణ కేంద్రం గిడ్డంగి, ఇరవెండి గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు శిక్షణ కేంద్రాన్ని గోదామును ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణంతో కలిసి ఆయన బుధవారం ప్రారంభించారు. ఇరవెండి గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు దేశానికి ఆదర్శమని దేశంలోని చాలా రాష్ట్రాలు మన సంక్షేమ పథకాలను కాఫీ కొడుతున్నాయని అన్నారు. దేశ రాజకీయంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని ఉద్ఘాటించారు. రాష్ట్రంలోని ప్రతి గడపకు ఏదో ఒక రూపంలో టిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు చేరాయని, ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధి చేకూరుందని ఆయన పేర్కొన్నారు. ఇదే సభలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా రైతులకు శిక్షణ కేంద్రాలతో పాటు నూతన రుణాలు, రైతు భీమ, రైతు బంధు, అధునాతన వ్యవసాయంపై మరింత పట్టు సాధించేందుకు రైతు శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఆరుగాలం పండించిన పంటను



గిడ్డంగుల్లో భద్రపరుచుకు నేందుకు గిడ్డంగులు నిర్మించాం అని అన్నారు. అనంతరం తానా అధ్యక్షులు తాళ్ళూరి జయశేఖర్ మాట్లాడుతూ .. గతంలో భద్రాచలం నుండి యూరియా బస్తాలు భుజాన వేసుకుని మోసేవాళ్లు అని,అటువంటి పరిస్థితి ప్రస్తుతం కనిపించకుండా గ్రామంలోని మనమధ్యనే ఈ గోదాంను కట్టడం చాలా సంతోషంగా ఉందని, గ్రామాభివృద్ధి కోసం పలు చోట్ల ఖమ్మంలో, భద్రాచలంలో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. గతంలో గ్రామాలలో చదువు సరిగ్గా లేక పట్టణాలలో చదువుకుని ఉద్యోగాలలో స్థిరపడేవాళ్ళు ప్రస్తుత పరిస్థితులలో పట్టణాలలో పెద్ద పెద్ద చదువులు చదువుకుని గ్రామాల వద్దకు వచ్చి వ్యవసాయంపై ఆశపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ కామిరెడ్డి శ్రీలత, మార్కెట్ కమిటీ చైర్మన్ పి.ముత్యాలమ్మ, పిఎసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, నియోజకవర్గ పరిశీలకులు మేడగం లక్ష్మీనారాయ ణరెడ్డి, తాలూరి ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరు పంచాక్షరయ్య, సర్పంచులు భూకే శ్రావణి, సిరిపురపు స్వప్న, కొరసా లక్ష్మి, పోతినేని సూరమ్మ, ఉప సర్పంచ్ ఎడమకంటి ఝాన్సీలక్ష్మి, మాజీ ఎంపీ టీసీ వల్లూరుపల్లి వంశీ కృష్ణ, మండల యువ జన అధ్యక్షులు గోనెల నాని, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సాలయ్య, మాజీ జడ్పిటీసీ భూపెల్లి నరసిం హారావు, మొరంపల్లి బంజర బిఆర్ఎస్ కమిటీ అధ్యక్షులు కైపు కగేందర్‌రెడ్డి, బూర్గంపహాడ్ టౌన్ అధ్యక్షులు సోహెల్ పాషా, సారపాక టౌన్ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాస రావు, సొసైటీ డైరెక్టర్లు పెద్దిరెడ్డి, బొల్లు రవి, షాబీర్ పాషా, వీర్రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# శభాష్ చందూ..

## ఫొటో గ్రాఫర్ చందూకి జాతీయ స్థాయి పురస్కారం

**ఖమ్మం,ప్రభాతవార్త**

ఖమ్మం మాజి పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యక్తి గత ఫోటో గ్రాఫర్ చందూకి జాతీయ స్తాయి పురస్కారం లభించింది. వనపర్తి ఫోటోగ్రఫి సొసైటి వారి ఆధ్వర్యంలో పాపికొండల ప్రాంతంలో జాతీయ స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. రెండు రోజల పాటు జరిగిన ఈ వర్క్‌షాప్‌లో వివిధ రాష్ట్రాలకు చెందిన 35 మంది ఫోటో గ్రాఫర్లు పాల్గొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రఖ్యాతగాంచిన కొమ్ము, కోయ నృత్యాలు, మత్స్యకారుల జీవనశైలీపై వర్క్‌షాప్ జరిగింది. ఈ సందర్భంగా నిర్వ హించిన స్పాట్‌ఫోటో కాంపిటీషన్‌లో చందూ తీసిన చిత్రాలనికి బంగారు పతకం లభించింది. బండి రాజన్ బాబు మెమో రియల్ గోల్డ్ మెడల్ పేరుతో ఈ బహు మతిని నిర్వాహకులు చందూకి అందజేశా రు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన చందూని పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు, దయాకర్ రెడ్డి అభినందించారు.

# పన్ను కట్టలేదని కాలేజీకి తాళం

**ఖమ్మం రూరల్, మార్చి 1, ప్రభాతవార్త ః**

మండల పరిధిలోని బారుగూడెం గ్రామ పంచాయతీలోని మహ్మదీయ ఇంజనీరింగ్, బీఈడి కళాశాల యాజమాన్యం గత 15సంవత్సరాలుగా పన్ను చెల్లించటం లేదని బుధవారం కళాశాల గేటు కు బుధవారం తాళం వేశారు. 15 సంవత్సరాలలో సుమారు రూ. 40లక్షల బకాయి ఉందని ఎన్ని సార్లు గ్రామపంచాయతీ నోటీసులు ఇచ్చినప్పటికి స్పందించక పోవటంతో కళాశాల గేటుకు తాళం వేసి కళాశాల ఎదుట కందకం తవ్వారు. నోటీసులకు




స్పందిచకపోవటంతో కళాశాలకు తాళం వేసినట్లు పంచాయతీ కార్యదర్శి లేఖలో పేర్కొన్నారు.

## మణుగూరు ఏరియా బొగ్గు ఉత్పత్తి 91 శాతం నమోదు

**-సమిష్టి కృషితోనే నిర్ధేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధన**

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 1 ః**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గడిచిన మాసానికి సంస్థ నిర్ధేశించి బొగ్గు లక్ష్యం 9లక్షల 95వేల800ల లక్షల టన్నులకు గాను 910442లక్షల టన్నులు సాధించామని ఏరియాలో 91 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైనట్లు జీఎం దుర్గం రాంచందర్ తెలిపారు. ఆయన బుధవారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమిష్టి కృషితోనే సంస్థ నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించవచ్చునని, సాధ్యమైనంత వరకు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిపై దృష్టి పెట్టామన్నారు. ఫిబ్రవరి మాసంలో 91 శాతం బొగ్గు ఉత్పత్తి



సాధించామన్నారు. 2022 ఏప్రిల్ 1 నుండి 2023 ఫిబ్రవరి వరకు 28 వరకు బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 10,50,3000 టన్నుల లక్ష్యానికి గాను 11,37,4932 టన్నులు సాధించి 108 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైందన్నారు. గడిచిన మాసంలో 11,21,117 బొగ్గు రవాణ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఓబీ బర్డెన్ 14లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 13.40 లక్షల క్యూబిక్ మీటర్లు వెలికితీయడం జరిగిందన్నారు. 2022 ఏప్రిల్ 1 నుండి 2023 ఫిబ్రవరి 28 వరకు 132.58 లక్షల క్యూబిక్ మీటర్లు తీసినట్లు ఏరియాలో 86 శాతం ఓబీ వెలికితీత నమోదైనట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎంలు జి.నాగేశ్వరరావు, డి.వెంకటేశ్వర్లు, పీవోలు లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, ఏరియా ఇంజనీర్ నర్సి రెడ్డి, డీజీఎంలు సలగల రమేష్, కె.వెంకట్రావ్, ఫైనాన్స్ మేనేజర్ అనురాధ, ఎస్టేట్ అధికారి బాబుల్‌రాజ్, డివైసీఎంవో మేరీకుమారి, పర్సనల్ అధికారి రమేశ్వర్‌రావులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**



బూర్గంపహాడ్ మండలంలోని సోంపల్లి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మరియు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావు ముఖ్యఅతిధిగా హాజరై ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. అంబేద్కర్ రాజ్యాంగ ద్వారానే సకల జనులందరికి న్యాయం జరుగుతుందని, ఆయన రాచనలతోనే దేశంలో అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగుతుందని అన్నారు. సీఎం కేసిఆర్ పాలనలో ప్రజలందరూ సుభిక్షంగా సంతోషంగా ఉన్నారన్నారు. దేశానికి తెలంగాణ రాష్ట్ర సంక్షేమ ప్రభుత్వం కావాలని ప్రజలంతా కోరుతున్నారని అన్నారు. నేటి యువత అంబేద్కర్ ఆలోచనల స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్ళాలని కోరారు. దళితులను ఆర్ధికంగా అభివృద్ధి సాధించేందుకే సీఎం కేసిఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి వారిని ఆదుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పొడియం ముత్యాలమ్మ, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మాజీ ఎంపీటీసీ వల్లూరుపల్లి వంశీకృష్ణ, సొసైటీ డైరెక్టర్‌లు బొల్లు రవి, పెద్దిరెడ్డి, మండల యువజన అధ్యక్షులు గోనెల నాని, సారపాకటౌన్ అధ్యక్షులు శ్రీనివాసరావు, బూర్గంపహాడ్ టౌన్ అధ్యక్షులు సోహెల్‌పాషా, నాయకులు ఖగేందర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాలయ్య, మాజీ జడ్పీటీసీ భూపెల్లి నరసింహారావు, కనుకు వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.